# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 29-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:130 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఇప్పటికీ జగన్ మారలేదు...

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. తన ఐదేళ్ల పాలనలో ఏపీ భవిష్యత్తును నాశనం చేసిన జగన్... ఇప్పుడు రాష్ట్రానికి దిగ్గజ కంపెనీలు రాకుండా అడ్డుకుంటున్నాడని మండిపడ్డారు. టీసీఎస్, గూగుల్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు రాష్ట్రానికి వస్తుంటే, వాటిని అడ్డుకునేందుకు తప్పుడు ప్రచారం.

## బ్యాంకాక్‌లో కాల్పులు...

థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో కాల్పులు కలకలం రేపాయి. ఒక దుండగుడు జరిపిన కాల్పుల్లో ఐదుగురు మృతి చెందగా, అనంతరం అతడు తనను తాను కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన ప్రసిద్ధ పర్యాటక ప్రదేశమైన చతుచక్ మార్కెట్ సమీపంలో చోటు చేసుకుంది. ఓర్ టు కో మార్కెట్‌లోకి ప్రవేశించిన దుండగుడు కాల్పులు జరపడంతో నలుగురు సెక్యూరిటీ గార్డులు, ఒక మహిళ ప్రాణాలు కోల్పోయారు.

### ఇంద్రకీలాద్రిపై దేవీ నవరాత్రి
## ఉత్సవాలు

- ఇంద్రకీలాద్రిపై సెప్టెంబర్ 22 నుంచి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం
- సెప్టెంబర్ 29న ముఖ్యమంత్రి చంద్రబాబు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు



04

### ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్నచిన్న విషయాలు
# పట్టించుకోకూడదు
### కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్



- పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత్- లోక్ సభలో చర్చ
- ఆపరేషన్ సిందూర్ పై సభకు వివరాలు తెలిపిన రాజ్ నాథ్ సింగ్
- పహల్గామ్ దాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత సైన్యం
- పార్లమెంటులో చర్చను ప్రారంభించి ప్రసంగించిన కేంద్రమంత్రి
- లోక్‌సభ పలుమార్లు వాయిదా పడటంతో 2 గంటలకు ప్రారంభమైన చర్చ

న్యూఢిల్లీ,జూలై28,(నిజం చెపుతాం) పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్రవాద శిబిరాలపై భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పై పార్లమెంటులో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చర్చను ప్రారంభించారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌పై భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన విషయం విదితమే. ఆపరేషన్ సిందూర్‌పై చర్చ చేపట్టాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ పార్లమెంటులో చర్చను ప్రారంభించి ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను ఆయన వెల్లడిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం 12 గంటలకు ఈ చర్చ ప్రారంభం కావాల్సి ఉండగా, బీహార్‌లో ఓటర్ల సమగ్ర సవరణ సర్వేపై విపక్షాలు ఆందోళన చేపట్టడంతో లోక్‌సభ పలుమార్లు వాయిదా పడింది. చివరకు మధ్యాహ్నం 2 గంటలకు సభ ప్రారంభమైంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సైన్యం ఎన్నో జాగ్రత్తలు తీసుకుంది. పాక్ లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆపరేషన్ నిర్వహించాం. పీఓకే, పాక్ లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి 100 మంది ఉగ్రవాదులను హతమార్చాం. 7 ఉగ్రవాద స్థావరాలు పూర్తిగా నేలమట్టం అయ్యాయి. ఆపరేషన్ సిందూర్ కేవలం 22 నిమిషాల్లోనే ముగిసింది.

### తెలంగాణ హైకోర్టుకు నలుగురు అదనపు జడ్జిల
## నియామకం

- దేశంలోని పలు హైకోర్టులకు 19 మంది జడ్జిలు, అదనపు జడ్జిల నియామకం
- జడ్జిలు, అదనపు జడ్జీల నియామకానికి రాష్ట్రపతి ఆమోదముద్ర
- వెల్లడించిన కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్



04

### ఇళయరాజాకు సుప్రీంకోర్టులో
## చుక్కెదురు

- సోనీ సంస్థతో ఇళయరాజా సంస్థ ఐఎంఎంఏకు వివాదం
- ఐఎంఎంఏ బదిలీ పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు
- బాంబే హైకోర్టులోనే కొనసాగనున్న కాపీరైట్ వివాదం



04

### బెస్ట్ పాలసీలన్నీ సింగపూర్ నుంచే
## వస్తున్నాయి

- సింగపూర్ లో చంద్రబాబు పర్యటన
- రెండో రోజు ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరం సదస్సుకు హాజరు
- సింగపూర్ తో తాము 30 ఏళ్లుగా పనిచేస్తున్నామని వెల్లడి



04

### శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న
## వరద ప్రవాహం

- సుంకేశుల, జూరాల నుంచి శ్రీశైలం జలాశయానికి 1,27,392 క్యూసెక్కుల వరద నీరు
- ప్రస్తుతం శ్రీశైలం ఔట్ ఫ్లో 1,40,009 క్యూసెక్కులు
- ప్రస్తుత నీటి మట్టం 882.40 అడుగులు



04

### బీసీ నాయకులు బీసీ రిజర్వేషన్ల కోసం
## సహకరించాలి



04

- బీసీలకు రిజర్వేషన్లపై ఢిల్లీకి వెళ్లనున్నట్లు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్
- రిజర్వేషన్లకు బీజేపీ శాసన సభలో ఆమోదం తెలిపిందన్న మంత్రి
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కోరేవారంతా తమతో కలిసి రావాలన్న మంత్రి
- ఆగస్టు 5, 6, 7 తేదీలలో రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరాం
- మంత్రి పొన్నం ప్రభాకర్

### రక్తం, నీళ్లు
## కలవవన్నారు


### లోక్‌సభలో కేంద్రంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన అసదుద్దీన్ ఒవైసీ



హైదరాబాద్,జూలై28,(నిజం చెపుతాం) పాకిస్థాన్‌తో ఒకవైపు ఉద్రిక్తతలు కొనసాగిస్తూనే, మరోవైపు వారితో క్రికెట్ ఎలా ఆడతారని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రశ్నించారు. "రక్తం, నీళ్లు కలిసి ప్రవహించవు" అని చెప్పిన ప్రభుత్వం, ఏ ప్రాతిపదికన వారితో క్రికెట్ మ్యాచ్‌లు ఆడేందుకు సిద్ధమవుతోందని ఆయన నిలదీశారు.

### హైదరాబాద్‌లో
## చిరుత సంచారం

- గోల్కొండలోని ఇబ్రహీంబాగ్ మిలిటరీ ప్రాంతంలో చిరుత
- రోడ్డు దాటుతున్న దృశ్యాలు కెమెరాలో నిక్షిప్తం
- బోన్లకు దొరకకుండా తప్పించుకొని తిరుగుతున్న చిరుత



04

### పహల్గామ్ ఉగ్రవాదుల
## ఎన్‌కౌంటర్

- జమ్మూలోని దాచిగామ్ లో ఎదురుకాల్పులు
- 'ఆపరేషన్ మహదేవ్' చేపట్టిన బలగాలు..
- పహల్గామ్ ఉగ్రవాదులు ముగ్గురు హతం



జమ్మూకశ్మీర్ లోని దాచిగామ్ లో ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. పహల్గామ్ లో దాడికి పాల్పడిన ఉగ్రవాదుల కదలికలకు సంబంధించిన సమాచారంతో దాచిగామ్ లో భద్రతా బలగాలు సోదాలు చేపట్టగా ఉగ్రవాదులు కాల్పులు జరిపినట్లు సమాచారం. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరుపుతున్నాయి. పహల్గామ్ ఉగ్రవాదులను తుదముట్టించే లక్ష్యంతో 'ఆపరేషన్ మహదేవ్' చేపట్టినట్లు ఉన్నతాధికారులు తెలిపారు.

### బాధిత కుటుంబాలకు
## న్యాయం జరగాలి

- సిగాచీ పరిశ్రమ ప్రమాద బాధితులకు పరిహార అందలేదన్న హరీశ్ రావు
- పరిహారం అందకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారన్న మాజీ మంత్రి

సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. కోటి పరిహారం అందేలా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని, కానీ రోజులు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పరిహారం అందలేదని బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పరిహారం ఎప్పుడు ఇస్తారని వారు నిలదీస్తున్నారని హరీశ్ రావు ప్రశ్నించారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆరోపించారు. కొన్ని కుటుంబాలకు లక్ష రూపాయలు మాత్రమే పరిహారం అందిందని ఆవేదన వ్యక్తం చేశారు.



# ప్రధానోపాధ్యాయ పోస్టులను వెంటనే మంజూరు చేయాలని పిఆర్టియుటీఎస్ డిమాండ్

ఆలేరు జూలై 28 (నిజం చెపుతాం) పీఆర్టీయూటీఎస్ ఆలేరు మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు మాధవి జోసఫ్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 10 వేల ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయ పోస్టులను వెంటనే మంజూరు చేయాలనీ,11,12 జీవోలను సవరించి కామన్ సీనియారిటీతో పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే సెప్టెంబర్ 1న సిపిఎస్ విద్రోహ దినంగా నిర్వహించే ఇంద్రపార్క్ మహా ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల చైర్మన్ బూడిద శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బుష్పాక రాములు,జిల్లా అధ్యక్షులు రావుల సత్యనారాయణ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి నారెడ్డి దశమంత రెడ్డి,జిల్లా ఉ



పాధ్యక్షులు సైదులు,మండల అసోసియేట్ అధ్యక్షులు గుండెబోయిన వ ం ల ్ల య ్ ్ ్ య , ఎ ో ా ం డ ి ్డ రంగయ్య,సుదర్శన్,సంపత్,శేఖర్,సంజీవరెడ్డి,సంగీత,రేణుక,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బూరుగడ్డలో శ్రీ గోదాదేవి అమ్మవారి పుట్టినరోజు ఘనంగా నిర్వహించడం జరిగింది

హుజూర్నగర్ మండలం జులై 28 నిజం చెపుతాం న్యూస్ (రూరల్) హుజూర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో ఈరోజు శ్రీ ఆదివారహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి వారి దివ్య క్షేత్రంలో శ్రీ గోదాదేవి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా ఉదయం 9 గంటలకు సుప్రభాతం సేవ అమ్మవారికి నవ కలశ అభిషేకము తులసి పూజ పుష్పాలంకరణ తదుపరి కుంకుమార్చన ఆరగింపు మంగళ శాసనము పల్లకి సేవ తీర్థ ప్రసాదము వినియోగ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగని గురవయ్య ధర్మకర్తలు తిరిపిశెట్టి హరీష్ కుమార్ కోలా కృష్ణ ప్రసాద్ గంధం అంజయ్య వేముల నరసింహారావు సిరిబేల్లి హనుమంతరావు మేరిగా కవిత ఆలయ నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ అర్చకులు ముడం బై హరీష్ కుమార్ ఆచార్యులు పి శ్రీనివాసచార్యులు కుమ్మరకుంట్ల వెంకటనారాయణ కొత్త ప్రవీణ్ కుమార్ గుప్తా యరగని గోపాలం



దొంగల సత్యనారాయణ మాడుగుల లింగయ్య గోవిందు వెంకటేశ్వరరావు శ్రవణ్ కుమార్ అచ్చాలు బ్రహ్మం అనసూయమ్మ ఉషారాణి ప్రవళిక ప్రియాంక విజయలక్ష్మి నాగలక్ష్మి అరుణమ్మ సావిత్రమ్మ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ఆలేరు ఐటీఐలో అడ్వాన్స్డ్ కోర్సుల కోసం ప్రవేశాలు

ఆలేరు జూలై 28 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతలో నైపుణ్యాలు మరియు ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రభుత్వ ఐటీఐలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏ.టి.సి) లో 2025 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభమయ్యాయని ప్రభుత్వ ఐటీఐ ఆలేరు ప్రిన్సిపల్ మరియు కన్వీనర్ బి.హరికృష్ణ వెల్లడించారు.ప్రస్తుతం ఐటీఐలో అందుబాటులో ఉన్న ఆధునిక కోర్సులు:1) మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, 2) ఇండస్ట్రియల్ రోబోటిక్స్ మరియు డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, 3) ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్స్,4) బేసిక్ డిజైనర్ మరియు వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్),5) అడ్వాన్స్డ్ సి.ఎన్.సి మిషన్ టెక్నీషియన్,6) మెకానిక్ %-% ఎలక్ట్రిక్ వెహికల్స్ కోర్సులు ఉన్నాయని,ఆసక్తిగల అభ్యర్థులు

Skill India
कौशल भारत - कुशल भारत
Industrial Training Institute

%ఫ్ట్రజూం://ఉిఛ్.వశ్రీఖఅస్త్రుఋ.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుని,తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ప్రభుత్వ ఐటీఐ ఆలేరు నందు సంప్రదించి సీటు పొందవలెనని అన్నారు.మరిన్ని వివరాలకు సెల్: 9866843920 ప్రిన్సిపల్ మరియు కన్వీనర్ బి. హరికృష్ణ ని సంప్రదించవచ్చానీ అన్నారు.వా

# దివ్యాంగుడు మంత్రికి విన్నపాలు

హుజూర్ నగర్ జులై 28 నిజం చెపుతాం న్యూస్ దివ్యాంగుడు భూక్యా నరసింహ భూక్య నరసింహ దివ్యాంగుణి. నేను హుజూర్‌నగర్‌లో 9 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నాను. జీవనోపాధి కోసం నేను సమోసాలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. నేను దివ్యాంగుడిని మరియు చాలా నిరుపేద స్థితిలో ఉన్నాను. నాకు సొంత స్థలం కానీ, ఇల్లు కానీ లేదు. ప్రస్తుతం అద్దె ఇంట్లో ఉంటున్నాను.ఆశ్రయం లేక చాలా ఇబ్బందులు పడుతున్నాను.వృద్ధాప్యం, వైకల్యం మరియు ఆర్థిక లేమి



కారణంగా నాకు సొంత ఇల్లు కట్టుకోవడం లేదా కొనుగోలు చేయడం అసాధ్యంగా మారింది. వానాకాలంలో, చలికాలంలో తీవ్రమైన కష్టాలను ఎదుర్కొంటున్నాను. దయచేసి నా పరిస్థితిని అర్థం చేసుకొని, పౌర సరఫరాల శాఖ మరియు నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మీ ద్వారా హుజూర్ నగర్ లో గల ఫణిగిరి రామ స్వామి గుట్ట వద్ద ఉన్న సింగల్ బెడ్ రూమ్ ఇల్లు కల్పించాలని మిమ్మల్ని వేడుకుంటున్నాను.మీ సహాయం నా కుటుంబానికి చాలా పెద్ద ఊరటనిస్తుందని మిమల్ని కోరుకుంటున్నాను .

# సమాచార హక్కు చట్టం ప్రతి సామాన్య మానవుడు హక్కు

**- సమాచార హక్కు చట్టం మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చెయ్యాలి**
**- కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన సమాచార చట్టం రక్షణ సమితి సభ్యులు**

డిండి జులై 28, నిజంచెపుతాం :సమాచార హక్కు చట్టం-2005 మానిటరింగ్ కమిటీ సభ్యులను ఏర్పాటు చేయాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని అనంతరం సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో సమాచార హక్కు చట్టం మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని అదేవిధంగా వారికి కమిటీ పట్ల దరఖాస్తు చేసుకునే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని వారు కోరారు. అదే విధంగా సమాచార హక్కు చట్టం ప్రభుత్వ అధికారుల పారదర్శక జవాబుదారీతనాన్ని పెంపొందించుటకు జిల్లా వ్యాప్తంగా పటిష్టంగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తద్వారా సమాచార హక్కు చట్టం ప్రతి సామాన్య మానవుడు అందుబాటులో ఉంటుందని వారు అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టంపై అవగాహన బోర్డులను ఏర్పాటు చేసి సంబంధిత సమాచారానికై సంప్రదించాల్సిన చరవాణి నెంబర్లను కూడా అందులో పొందుపరచాలని ప్రతి రెండు నెలలకు ఒకసారి



సమాచార హక్కు చట్టంపై సమీక్ష నిర్వహించి పటిష్టంగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వల్ల సామాన్య ప్రజలకు సమాచార హక్కు చట్టం అందుబాటులో ఉంచడంతో పాటు ప్రభుత్వ అధికారులను జవాబుదారీతనం పెరిగి పాలనలో పారదర్శక సాధ్యమవుతుందని తెలిపారు.గ్రామస్థాయి సెక్రెటరీ నుండి రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఉద్యోగి ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పించి బాధ్యతాయుతంగా సమాచారం కోరితే సమాచారం ఇవ్వవలసిందిగా చట్ట ప్రకారం కోరిన వారికి తప్పక సమాచారం ఇచ్చే విధంగా అధికారులకు అవగాహన కల్పించాలని వారు కోరారు.వారితోపాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్, రాష్ట్ర కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి లు ఉన్నారు.

# "ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం"

నేరేడుచర్ల, జులై 28(నిజం చెపుతాం న్యూస్): పీఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు నేతృత్వంలో ఉపాధ్యాయులు విద్యార్థులు మొక్కలు నాటారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతఅని, ప్రపంచవ్యాప్తంగా పట్టణీకరణలో భాగంగా అడవులనరికివేతతో ప్రకృతి సమతుల్యతదెబ్బతిని పర్యావరణానికి చేటుఏర్పడి చివరికి మానవాళిమనుగడ ప్రశ్నార్థకంలోపడనుందని ఇట్టిపరిస్థితిని అధిగమించుటకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి,చెట్లను పరిరక్షించాలని,విద్యార్థుల్లో ప్రకృతి,పర్యావరణపరిరక్షణపట్ల అవగాహన పెంచేందుకు ఆహ్లాదకర వాతావరణం విద్యార్థుల్లో మెరుగైన ఆలోచనలకు దో వా ద వ డ ు త ు ం ద ని , పా ం ్ శా ల లో వె ు ు క్ ్క లు విరివిగానాటుతూ,సంరక్షిస్తున్నామని అన్నారు కార్యక్రమంలో ఉ



పాధ్యాయులు పి వీరబాబు ఎన్ సైదులు రషీద్ ఖాన్ జానకిరాములు శౌరి వెంకటేశ్వరరావు మాధవి నాగమణి,ఎన్ వి, వెంకటరెడ్డి,యాదగిరి,రామ్మూర్తి,బాలు శ్రీనివాసరావు,నగేష్,లాల్ సాహెబ్ సరస్వతి వెంకటేశ్వర్లు విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజావాణిలో వచ్చిన అర్జీలకు సత్వర పరిష్కార చర్యలు చేపట్టాలి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 28(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరు కార్యాలయంలో ప్రజావాణిలో వచ్చిన అర్జీలకు సత్వర పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 81అర్జీలను,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కలసి అర్జీలను స్వీకరించారు.సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 59,జిల్లా పంచాయతీ శాఖ 9,జిల్లా సంక్షేమ శాఖ 3,మున్సిపాలిటీ 3, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 2,జిల్లా విద్యా శాఖ 2,సర్వే ల్యాండ్స్,అటవీ శాఖ,విద్యుత్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.వివిధ



శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి,హౌసింగ్ పి.డి విజయ సింగ్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వైశ్య రాజకీయ రణభేరి సభను జయప్రదం చేయండి

**- జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వర్లు.**

నేరేడుచర్ల,జూలై 28(నిజం చెపుతాం న్యూస్):వైశ్యుల ఆత్మగౌరవం హక్కుల సాధన కోసం ఆగస్టు 3 నా హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లోనిర్వహించే వైశ్య రాజకీయ రణభేరి సభలో అత్యధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్లు కోరారు, సోమవారం సాయంత్రం నేరేడుచర్లలో రణభేరి సభ విజయవంతం చేయాలని వాల్ పోస్టర్ నుఆవిష్కరించి అనంతరం పాలకీడు, నేరేడుచర్ల మండలాల ఆర్యవైశ్య సంఘంలాసమాయత్త సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేమెంతో మాకంత ఇవ్వాలని డిమాండ్ తొరణభేరి సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్యులు పోటీ చేయాలని వారికి కోసం జిల్లా ఆర్యవైశ్య సంఘం తోడ్పాటున అందిస్తుందని అన్నారు, రణభేరి సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి నూనె నాగన్న, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి గరిణె శ్రీధర్, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు రాచకొండ శ్రీనివాసరావు, కంది



బండ శ్రీనివాసరావు,తడకమల్లనరసింహస్వామి, భువనగిరి అంజయ్య, గుండా బిక్షపతి, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, కొత్త లక్ష్మణ్, పాల్వాయి కృష్ణమూర్తి, గుండా సత్యనారాయణ, ఊటుకూరి నటరాజ్, జూలూరు అశోక్, గెల్లి లక్ష్మీనరసింహారావు, గజ్జల కోటేశ్వరరావు, మోశెట్టి మోహన్, రాచకొండ అంజయ్య, పాల్వాయి గోపాలకృష్ణ, పోతుగంటి సత్యనారాయణ, తాళ్లూరు శీను, గరిణె సతీష్, గజవెల్లి వెంకటేశ్వర్లు, గజవెల్లి నరసింహారావు, గరిణె వెంకటేశ్వర్లు, కందిబండ శ్రీనివాస్, మాశెట్టి లక్ష్మయ్య, దామర సత్యనారాయణ, మునుగోటి సతీష్, యాద ఎల్లయ్య, గెల్లి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారూ

# మా ఇసుక మాకే కావాలి....

**- కోడిచర్ల గ్రామస్తుల డిమాండ్**

జులై 28 (నిజం చెపుతాం) కోటగిరి- మా ఇసుక మాకే కావాలంటూ పోతాంగల్ మండలం కోడిచర్ల గ్రామస్తులు డిమాండ్ చేశారు. పోతంగల్ గ్రామానికి చెందిన ఇసుక వే బిల్లుల పై కోడిచర్ల గ్రామ శివారు సర్వే నెంబర్ 334



నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని కోడిచర్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమంగా తమ గ్రామ శివారు నుండి ఇసుక తరలింపున అడ్డుకోవాలని తహసీల్దార్ గంగాధర్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమం లో కోడిచర్ల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ రాష్ట్రాల రైస్ మిల్ కార్మికులనుంచి పిలాన్ ఫింగర్ ప్రింట్ డైవైస్ ద్వారా సేకరించడం జరిగింది

**- ఎస్సై రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో**

నేరేడుచర్ల, జులై 28(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మండలంపట్టణంలోని వివిధ రైస్ మిల్లులో పనిచేస్తున్న బయటి రాష్ట్రాల కార్మికుల దగ్గర సోమవారం రోజు పిలాన్ ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా వివిధ రైస్ మిల్లులలో పనిచేస్తున్న బయట రాష్టాలకు సంబంధించిన కార్మికుల ఫింగర్ ప్రింట్ చెక్ చేయడమైనది దీని ద్వారా వారి యొక్క నేర చరిత్ర తెలుసుకొని నేరాలని కట్టడి చేయవచ్చు. కావున ప్రజలు అనుమానితులు కనిపిస్తే డయల్ 100 ద్వారా గాని నేరుగా గాని పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరు. మరియు గంజాయి వాడకం, రవాణా




మీద కూడా నీఘా ఉంచడమైనది కావున తల్లి తండ్రులు వారి పిల్లల శ్రద్ధ ఉంచగలరు అని పోలీసు వారి హేచ్చరిక. 50 గ్రామ గంజాయి దొరికిన కూడా కేసు రిజిస్టర్ చేయడం జరుగుతుంది.వా

# అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతుంది





**- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం కట్టుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**
**- పేదలకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేరుస్తాం**
**- నియోజకవర్గ అభివృద్ధి కొరకు 1400 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగింది**
**- శాసనసభ్యులు మందుల సామేలు**

నాగారం జులై 28.నిజం చెపుతాంఅర్హులైన ప్రతి పేదవానికి రేషన్ కార్డులు అందజేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ తెలిపారు. సోమవారం నాగారం గ్రామంలోని ఆనంద్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమాలలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెలు తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పూర్తి పారదర్శకంగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన వారికి మాత్రమే కార్డులు మంజూరి చేస్తామన్నారు. నాగారం గ్రామంలో కొత్తగా నూతన రేషన్ కార్డులు 429 మంజూరు అయ్యాయని, కార్డులలో కొత్త వారి చేర్పులు 919 మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అయిన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇల్లు కట్టుకోవాలని, ఇంటికి కావలసిన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. వర్ధమాన కోటలో కేజీబీవీ ప్రారంభించడం జరిగిందని, ఇది ఉన్నత చదువులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తమ పిల్లలను కేజీబీవీలో చేర్పించి మంచిగా చదువు చెప్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు.తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెలు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఇప్పటివరకు 1400 కోట్లు ప్రభుత్వ మంజూరు చేసినట్లు తెలిపారు. నాగారంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు, నూతన రేషన్ కార్డు పొందిన లబ్ధిదారుకుదారులకు తమ చేతుల మీదుగా మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని,ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు లబ్ధిదారులకు ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, పిఎసిఎస్ చైర్మన్లు గుడిపాటి సైదులు, చంద్రశేఖర్, సురేందర్ రెడ్డి, తాసిల్దార్ శ్రీకాంత్, నాగారం తాసిల్దార్ హరికృష్ణ, ఎంపీడీవో మారయ్య ,సీనియర్ అసిస్టెంట్ షఫీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# మంగలి బండ తండా - బండ తండా గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి..

**- ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్‌లి**

జనగాం జిల్లా జూలై 28(నిజాం చెప్తాం):భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ గారికి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇచ్చిన నాయకులు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొదల లవ కుమార్ మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి పట్టణ మరియు జిల్లా కేంద్రానికి చాలామంది విద్యార్థులు పై చదువుల రీత్యా రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారు కావున అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కలిగించే విధంగా చూడాలని అన్నారు అదేవిధంగా రఘునాథపల్లి మండలం మంగలి బండ తండా- బండ తండా గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు ఆ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న చాలామంది విద్యార్థులు మరియు ప్రజలు రోజువారి దినచర్యలో భాగంగా ప్రైవేట్ వెహికల్స్ లో వెళ్లలేక ఇబ్బంది పడుతున్నారు కావున తక్షణమే జిల్లా అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా



విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని అన్నారు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు లేనిపక్షంలో జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు గొడుగు రమేష్ భాష కార్ల అక్షిత్ మాలి సాయి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సబ్ కలెక్టర్ ని మర్యాదపూర్వాంగా కలిసిన నారాయణాఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణాఖేడ్ నియోజకవర్గ ప్రతినిధి జులై 29 (నిజం చెపుతాం) నారాయణాఖేడ్ నియోజకవర్గనికి నూతన సబ్ కలెక్టర్ గా నియమితులైన ఎన్.ఉమాహారతి ని వారి కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి వారితో పాటు దారం శంకర్ సెట్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్,తహెర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు,రమేష్ చౌహన్ తదితరులు ఉన్నారు



# ఉప్పల్ డివిజన్ అభివృద్ధికి నిధుల మంజూరు

**- సత్య నగర్,విజయపురి కాలనీ లో చేపట్టనున్న పనులు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 28 ( నిజం చెపుతాం ) ఉప్పల్ డివిజన్‌కు నిధులు మంజూరు అయ్యాయి. ఉప్పల్ డివిజన్‌లోని సత్యానగర్ ,విజయపురి కాలనీలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు రూ.40 లక్షల నిధులను ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మంజూరు చేయించారు. ఈ నిధులతో త్వరలోనే అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. డివిజన్‌కు నిధులను మంజూరుకు సహకరించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కాలనీ వాసులు. ఉప్పల్ డివిజన్‌లోని సత్యానగర్,విజయపురి కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.40లక్షలు మంజూరు అయ్యాయి. సత్యానగర్ ,విజయపురి కాలనీలవాసులకు నిధుల మంజూరుకు సంబంధించిన పత్రాలను రజిత పరమేశ్వర్‌రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో విజయపురి కాలనీ అధ్యక్షులు లింగ రెడ్డి ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, తుమ్మల దేవి రెడ్డి,సుంకు శేఖర్ రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి,నత్తల మహేందర్ రెడ్డి, రాజీ



రెడ్డి,రాములు,నాగార్జున రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,వెంకటేష్ యాదవ్, గోవర్ధన్,మోహన్,ప్రవీణ్ కుమార్, మాధవ్ రెడ్డి,సుబ్బారావు,దివాకర్ రెడ్డి,మస్తాన్ రెడ్డి,నరేందర్ రెడ్డి, రాజు,నర్సీ రెడ్డి,భిక్షం రెడ్డి, రాజేందర్, మహేందర్ రెడ్డి,జితేందర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి పెసర్కాయల నర్సీ రెడ్డి ,సత్యనగర్ కాలనీ అధ్యక్షులు విజయ్ కుమార్,అశోక్ గుప్తా, కుశంగళ సతీష్,కాసజు సత్యనారాయణ,కరుణాకర్, కృష్ణ మోహన్, రజినీకాంత్, కృష్ణ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు

# సబ్ కలెక్టర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 28(నిజం చెపుతాం) నారాయణఖేడ్ లో నూతనంగా ఏర్పడిన సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో స్వాగతం తెలిపి అనంతరం ఆర్డీఓ అశోక చక్రవర్తి గారిని శాలువాతో సన్మానించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు ఆర్డీఓ అశోక చక్రవర్తి,మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్ మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రావు పాటిల్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ విట్టల్, నాయకులు శివకుమార్, శ్రీనివాస్, దస్తగిరి, తదితరులు ఉన్నారు.



# ఆయిల్ పామ్ మరియు ఉద్యాన పంటల సాగు పై అవగాహనా సదస్సు

**- ఏ ఈ ఓ సమతా రెడ్డి**

సంగా రెడ్డి నారాయణ ఖేడ్ నియోజకవర్గ ప్రతీనిది జులై 28 (నిజం చెపుతాం)రైతులకు తెలియచేయునదేమనగ .మంగళవారం నాడు తేది 29.07.2025 నాడున ఉదయం 11 గంటలకు రైతువేదిక సిర్గాపూర్ లో వ్యవసాయ మరియు ఉద్యానవన అధికారుల సమన్వయంతో రైతువేదిక సిర్గాపూర్ లో ఆయిల్ పామ్ సాగు విధానం గురుంచి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున రైతులందరు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని వ్యవసాయ విస్తీర్ణ అది కారి సమతా రెడ్డి తెలిపారు

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ బి. ఎస్. లత.**

జగిత్యాల, జులై 28 (నిజం చెపుతాం ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి. ఎస్. లత సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీఓ లతో కలిసి అదనపు కలెక్టర్ బి.ఎస్ లత స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 93



ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల ఆర్డీఓలు మధు సుధన్, జివాకర్ రెడ్డి, డి ఆర్ డి ఓ రఘు వరన్, డిపిఓ మధన్ మోహన్, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్: ప్రజావాణికి 112 దరఖాస్తులు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 28 (నిజం చెపుతాం):- నిజామాబాద్ కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమానికి 112 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్తో పాటు, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, మెప్మా పీడీ రాజేందర్, ఏసీపీ వెంకటేశ్వర్ రావుకు అర్జీలు అందజేశారు.



# రామంతపూర్ చిన్న చెరువులో గేట్ వాల్ ఐరన్ షీట్ తుప్పు పట్టడంతో అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్,





**- నోట్బుల్ట్ తో సహా నూతన ఏర్పాటు చేసిన అధికారులు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 28 (నిజం చెబుతాం) సోమవారం రామంతపూర్ డివిజన్ లోని చిన్న చెరువు కట్ట వద్ద గల గేట్ వాల్ ఐరన్ షీట్ తుప్పు పట్టి పోవడంతో చెరువులోని నీరు లీక్ అవుతుండగా, ఈ విషయాన్ని కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు కి ప్రజలు ఫిర్యాదు చేయగా, ఆమె వెంటనే స్పందించారు.తక్షణమే డీఆర్ఎఫ్ టీం, హైడ్రా యంత్రాలు జిహెచ్ఎంసి అధికారులకు సమాచారం ఇచ్చి, యుద్ధప్రాతిపదికన పని ప్రారంభమయ్యింది. చెరువులో నీటి అడుగు స్థిరంగా ఉ న్నప్పటికీ, తుప్పు పట్టిన నట్ బోల్ట్ ఊడిపోవడంతో వాటిని తీసి మరమ్మతులు చేయడం, అలాగే మట్టి సంచులు వేయడం ద్వారా నీటి లీకేజీని అడ్డుకున్నారు. ప్రస్తుతం వరద పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో డిఆర్ఎఫ్, హైడ్రా టీములు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న నిర్లక్ష్యం జరిగినా వెంటనే పై అధికారులకు సమాచారం ఇవ్వాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డివిజన్ ఈఈ శుక్లజ్, ఏఈ సుధీర్ డిఆర్ఎఫ్, హైడ్రా సిబ్బంది పాల్గొన్నారు.సోమవారంరామంతపూర్ డివిజన్ లోని చిన్న చెరువు కట్ట వద్ద గల గేట్ వాల్ ఐరన్ షీట్ తుప్పు పట్టి పోవడంతో చెరువులోని నీరు లీక్ అవుతుండగా, ఈ విషయాన్ని కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు కి ప్రజలు ఫిర్యాదు చేయగా, ఆమె వెంటనే స్పందించారు. తక్షణమే డీఆర్ఎఫ్ టీం, హైడ్రా యంత్రాలు జిహెచ్ఎంసి అధికారులకు సమాచారం ఇచ్చి, యుద్ధప్రాతిపదికన పని ప్రారంభమయ్యింది. చెరువులో నీటి అడుగు స్థిరంగా ఉ న్నప్పటికీ, తుప్పు పట్టిన నట్ బోల్ట్ ఊడిపోవడంతో వాటిని తీసి మరమ్మతులు చేయడం, అలాగే మట్టి సంచులు వేయడం ద్వారా నీటి లీకేజీని అడ్డుకున్నారు. ప్రస్తుతం వరద పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో డిఆర్ఎఫ్, హైడ్రా టీములు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న నిర్లక్ష్యం జరిగినా వెంటనే పై అధికారులకు సమాచారం ఇవ్వాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డివిజన్ ఈఈ శుక్లజ్, ఏఈ సుధీర్ డిఆర్ఎఫ్, హైడ్రా సిబ్బంది

# బీరప్ప గడ్డ లో శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ నూతన ఆలయానికి ముఖద్వారా ఏర్పాటు కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 28 (నిజం చెపుతాం) చిల్కానగర్ డివిజన్ లో బీరప్ప గడ్డలో నీ బొమ్మల బస్తిలో శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో ముఖ ద్వారం ఏర్పాటు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఎలక్షన్లో భాగంగా ఇచ్చిన హామీని నెరవేర్చుటకై అమ్మవారి ఆశీస్సులతో బొమ్మల బస్తీలోని శ్రీ శ్రీశ్రీ నల్ల పోచమ్మ ఆలయాన్ని పునర్నిర్మాణం చేయుట మహాభాగ్యం కలిగినందుకు ఎంతో అదృష్టంగా భావిస్తూ ఈ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ముఖద్వారాన్ని పవిత్రమైన ముహూర్తంలో పూజా కార్యక్రమాలతో ఏర్పాటు చేయడం జరిగిందని కొని ఆడారు. శ్రీశ్రీశ్రీ నల్లపోచమాలయాన్ని నిర్ణీత సమయంలో పూర్తి చేస్తానని బస్తి వాసులకు ఎలక్షన్లో ఇచ్చిన హామీనినిలబెట్టుకుంటానని, అమ్మవారి ఆశీస్సులు బస్తీ వాసులందరూ పొందే విధంగా ఆలయ నిర్మాణం తొందరగా పూర్తి చేస్తానని కొనియాడారు. ఆగస్టు మాసంలో ఉప్పల్ శాసనసభ్యులు



బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో నూతన ఆలయా విగ్రహ ప్రతిష్ట ప్రారంభోత్సవం కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఉప్పల్ పుర ప్రముఖులు నిదానకవి శ్రీరాములు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోకొండ జగన్, బింగి శ్రీనివాస్, బాలు, మార్క శీను గణేష్, బస్తీ వాసులు బొమ్మల జంగయ్య, సురేష్, అర్చకులు కన్నయ్య పంతులు బస్తి వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాత బిల్డింగ్ ను కూల్చి,నూతన బిల్డింగ్ నిర్మాణం చేయాలి




నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 28 ( నిజం చెపుతాం)ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాత బిల్డింగ్ ను కూల్చి,నూతన బిల్డింగ్ నిర్మాణం చేయాలి. మ త్రశాలలో,మరుగుదొడ్ల నిర్మాణం చేయాలని (పి.డి.ఎస్ యు) జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల పాత బిల్డింగ్ ను కూల్చివేయాలని,శిథిల వ్యవస్థలో ఉన్న మూత్రశాలలో,మరుగుదొడ్లు త్వరగా పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పరిమిత రెడ్డి గారికి. (పిడిఎస్ యు) ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా (పి.డి.ఎస్.యు) జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కొనసాగుతున్నది. ఆ బిల్డింగ్ పాతది కావడంతో కొన్ని క్లాస్ రూమ్స్ పెచ్చులు ఉడిపోవడం తో, నూతనంగా గత మూడు సంవత్సరాల కింద కొత్తగా కొన్ని క్లాస్ రూములను నిర్మాణం చేశారు.కానీ ఇప్పటికి కొన్ని క్లాసులు ఆ పాత బిల్డింగ్ లోనే కొనసాగుత ఉన్నాయి.ఈ పాత బిల్డింగ్ ని పడగొట్టాలని గతంలో స్థానిక ఎమ్మెల్యేకు మరియు జిల్లా కలెక్టర్ కు రాతపూర్వకంగా వినతి పత్రం కూడా ఇవ్వడం జరిగింది.దానికి అమౌంట్ కూడా శాంక్షన్ అయినవని చెప్పారు. కానీ నేటికీ వరకు స్టార్ట్ కాలేదు. విస్తృతంగా అకాల వర్షాలు కురుస్తుండడంతో కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు తిరిగే సమయంలో గోడలు కూలితే విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది. ఇప్పటికే కొన్ని క్లాస్ రూమ్ లో పై పెచ్చులూడి పడుతున్న పరిస్థితి ఉన్నది. మొన్న కాల వర్షాలకు రాజస్థాన్ రాష్ట్రంలో స్కూల్ పాత బిల్డింగ్ కూలి ఏడు మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. 30 మందికి పైగా గాయాల పాలైన పరిస్థితి ఉన్నది. తక్షణమే స్పందించి ఆ పాత బిల్డింగ్ ను కూల్చివేయడానికి పనులు ప్రారంభించే రకంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ కళాశాలలో దాదాపు 500 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తుంటారు. కానీ వాళ్లకు తగిన మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవు. గర్ల్స్ కు మూడు ఉన్న అవి కూడా ,శిథిల వ్యవస్థలో ఉన్నాయి. బాయ్స్ కు అసలే లేని పరిస్థితి ఉన్నది. దీనితో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి ఉన్నది.విద్యార్థుల సంఖ్య కు అనుకునంగా ,శిథిల వ్యవస్థలో ఉన్న మూత్రశాలను, మరుగుదొడ్లు పూర్తి చేయాలని, కళాశాల పాత బిల్డింగ్ ను వెంటనే కూల్చాలని స్థానిక ఎమ్మెల్యే గారికి వివరించడం జరిగింది. స్పందించిన ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గారు. వెంటనే పనులు ప్రారంభించాలని ఉన్నత అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రంను స్థానిక ఎమ్మెల్యే చిట్టెంపర్నిక రెడ్డి గారికి ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యేను కలిసిన వారిలో (పి.డి.ఎస్. యు ) జిల్లా సహకార దర్శి వెంకటేష్ ,జిల్లా కోశాధికారి మహేష్ ,నాయకులు సురేష్ (పి.డి.ఎస్.యు) బృందం పాల్గొన్నారు.

# ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజీలో ఫిజికల్ సైన్స్ విభాగము ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం,





## - ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ" ను ఘనంగా ప్రారంభించిన గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 28 (నిజం చెపుతాం)ఈ విశిష్ట ఘట్టాన్ని పురస్కరించుకొని కళాశాల డైరెక్టర్ బ్రదర్ జాన్ కలరక్కల్ హృదయపూర్వక స్వాగత వ్యాఖ్యలతో సభను ప్రారంభించారు.ప్రిన్సిపాల్ జయంతి రెడ్డి సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులకు విద్యార్థులకు ఈ సదస్సు ప్రాముఖ్యతను వివరించడంతో పాటు దాని ముఖ్యాంశాలను లక్ష్యాలను విశదంగా వివరించారు.ఈ సందర్భంగా గవర్నర్ విశిష్ట జీవిత ప్రయాణాన్ని ప్రతిబింబించే వీడియోను ప్రదర్శించారు. అనంతరం గవర్నర్ ఈ అంతర్జాతీయ సదస్సును అధికారికంగా ప్రారంభిస్తూ, సదస్సు స్మరణికను ఆవిష్కరించారు. తన ప్రారంభ భాషణలో గవర్నర్ శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి అవసరంపై దృష్టి సారించారు. “తెలంగాణ రాష్ట్రం శాస్త్ర సాంకేతిక రంగాలలో వేగంగా ముందుకు సాగుతోంది” అని హర్షాతిరేకంగా పేర్కొన్నారు. భవిష్యత్తును నిర్మించడంలో విజ్ఞానం ఆవిష్కరణల ప్రాధాన్యతను హైలైట్ చేస్తూ, అకడమిషియన్లు పరిశోధకులు కొత్త ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని ఉద్బోధించారు. ఈ సందర్భంలో గవర్నర్ మహాత్మా గాంధీ “శాస్త్రం మానవత్వంతో కలిసినపుడే సమాజానికి అసలైన మేలును కలిగిస్తుంది” అనే సందేశాన్ని ప్రస్తావించారు. అదేవిధంగా, డాక్టర్ ఏ.పి.జే. అబ్దుల్ కలాం గారి శాస్త్ర విజ్ఞానంపై ఉన్న ప్రగాఢ విశ్వాసాన్ని గుర్తుచేశారు. అబ్దుల్ కలాం ఎప్పటికీ శాస్త్రాన్ని మానవత్వానికి ఒక గొప్ప వరంగా భావించేవారు. ఆయన ప్రకారం శాస్త్రం అనేది మానవాళికి అభివృద్ధి సాధించడానికి ఒక శక్తివంతమైన సాధనం. శాస్త్ర విజ్ఞానాన్ని మానవ హితానికి వినియోగించాలే గానీ దుర్వినియోగం చేయరాదు అని ఆయన హెచ్చరించారు. అతని ప్రత్యేక హాజరును గుర్తిస్తూ, సంప్రదాయ గౌరవాలతో గవర్నర్ ను సత్కరించారు, ఇది ఈ అంతర్జాతీయ సదస్సుకు ఎంతో విశిష్టతను కలిగించింది. అనంతరం లిటిల్ ఫ్లవర్ కళాశాల కరస్పాండెంట్ బ్రదర్ అరుణ్ ప్రకాష్ కృతజ్ఞతా పూర్వక ధన్యవాదాలర్పణతో కార్యక్రమాన్ని ముగించారు. ఆయోజకులతో ఒక జ్ఞాపిక గ్రూప్ ఫోటో తీసి ఈ సహకార భావనను స్మరించేందుకు శాశ్వత గుర్తుగా నిలిపారు. భారత జాతీయ గీతాన్ని గౌరవంగా ఆలపిస్తూ ఈ చారిత్రక వేడుకకు ఘన ముగింపు పలికారు.



# ఇంద్రకీలాద్రిపై దేవీ నవరాత్రి ఉత్సవాలు..

బెజవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన వివరాలను ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో) శీనానాయక్ వెల్లడించారు. ఈ ఏడాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంద్రకీలాద్రిపై సెప్టెంబర్ 22 నుంచి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సెప్టెంబర్ 29న అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని పేర్కొన్నారు. ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని సెప్టెంబర్ 22న బాలా త్రిపుర సుందరిగా, 23న గాయత్రీ దేవి, 24 అన్నపూర్ణ దేవి సెప్టెంబర్ 25న కాత్యాయని దేవి, 26న మహాలక్ష్మి అలంకారం, 27న లలితా త్రిపుర సుందరి, 28న మహా చండీ దేవి, 29న సరస్వతి దేవి, 30న దుర్గాదేవిగా అలంకరిస్తారని స్థానాచార్యులు శివప్రసాద్ శర్మ తెలిపారు. అక్టోబర్ 2వ తేదీన ఉదయం 9 గంటల 30 నిమిషాలకు పూర్ణాహుతి కార్యక్రమం జరుగుతుంది. అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు కృష్ణా నదిలో హంసవాహక తెప్పోత్సవం నిర్వహిస్తామని ఈవో శీనానాయక్ వివరించారు.

# ఇళయరాజాకు సుప్రీంకోర్టులో చుక్కెదురు

సంగీత సమ్రాట్ ఇళయరాజాకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన సంస్థ ‘ఇళయరాజా మ్యూజిక్ అండ్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్’ (ఐఎంఎంఎ) దాఖలు చేసిన బదిలీ పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం తిరస్కరించింది.సోనీ మ్యూజిక్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బాంబే హైకోర్టులో దాఖలు చేసిన కాపీరైట్ ఉల్లంఘన కేసును మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేయాలని ఐఎంఎంఎ కోరింది. అయితే, సోనీ ముందుగా బాంబే హైకోర్టులో కేసు వేసినందున ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ బదిలీని నిరాకరించింది. దీంతో, ఈ కాపీరైట్ వివాదం బాంబే హైకోర్టులోనే కొనసాగనుంది.సోనీ మ్యూజిక్ ఆరోపణలఐఎంఎంఎ తమ 536 టైటిల్ ఆల్బమ్‌లలో కనీసం 228 ఆల్బమ్‌లను మూడో పక్షంతో స్ట్రీమింగ్ చేయడం ద్వారా కాపీరైట్ ఉల్లంఘనలకు పాల్పడిందని సోనీ మ్యూజిక్ ఆరోపించింది. ఈ ఉల్లంఘన 2021 డిసెంబరులో తమ దృష్టికి వచ్చిందని, ఆ తర్వాత 2022లో కేసు దాఖలు చేశామని సోనీ తెలిపింది. తమ పాటలపై రాయల్టీ హక్కులు క్లెయిమ్ చేయకుండా ఐఎంఎంఎను నిషేధించాలని సోనీ కోరుతోంది.ఐఎంఎంఎ తన వాదనలో సోనీ “తప్పుడు అత్యవసర పరిస్థితి” సృష్టిస్తోందని పేర్కొంది. ఇళయరాజా రచనలు 2015 నుంచి ‘ట్రెండ్ లౌడ్ డిజిటల్’ ద్వారా పంపిణీ చేయబడుతున్నాయని, ఈ విషయం సోనీకి తెలుసని తెలిపింది.

# బీసీ నాయకులు బీసీ రిజర్వేషన్ల కోసం సహకరించాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి వెళ్లనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంత్రివర్గ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రిజర్వేషన్లకు శాసనసభలో ఆమోదం తెలిపిన బీజేపీ, ఢిల్లీలో అడ్డుకుంటోందని ఆరోపించారు. ఆగస్టు 5, 6, 7 తేదీలలో రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోరేవారందరూ తమతో కలిసి ఢిల్లీకి రావాలని పిలుపునిచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్ సహా రాష్ట్రంలోని అన్ని పార్టీలలో ఉన్న బీసీ నాయకులు బీసీ రిజర్వేషన్ల కోసం సహకరించాలని కోరారు. న్యాయపరమైన చిక్కులు లేకుండా రాష్ట్రంలో కులగణన చేశామని అన్నారు. ఎన్నికలు ఆలస్యమైతే స్థానిక సంస్థల నిధులకు చాలా ఇబ్బంది అవుతుందని ఆయన అన్నారు.

# బెస్ట్ పాలసీలన్నీ సింగపూర్ నుంచే వస్తున్నాయి

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు సింగపూర్ పర్యటన రెండో రోజు ఏపీ–సింగపూర్ బిజినెస్ ఫోరం సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగిస్తూ... ప్రపంచంలో ఎలాంటి బెస్ట్ పాలసీలు వస్తున్నా, అవి సింగపూర్ నుంచే వస్తున్నాయని అన్నారు. సింగపూర్ ప్రభుత్వంతో తాము 30 ఏళ్లుగా పనిచేస్తున్నామని చెప్పారు. తాను 90వ దశకంలో మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు, హైదరాబాదు ఉప్పల్ లో సింగపూర్ టౌన్ షిప్ ఏర్పాటు చేయాలని కోరానని వెల్లడించారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లోనూ సింగపూర్ తరహాలో వరల్డ్ క్లాస్ సిటీ నిర్మించాలని దృఢ సంకల్పంతో ఉన్నామని అన్నారు. రాజధాని మాస్టర్ ప్లాన్ ఉచితంగా ఇచ్చేందుకు సింగపూర్ ముందుకువచ్చిందని తెలిపారు. 2014లో ఏపీ మాస్టర్ ప్లాన్ కోసం సింగపూర్ వచ్చానని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులను చక్కదిద్దేందుకే ఇప్పుడు మళ్లీ వచ్చానని చంద్రబాబు స్పష్టం చేశారు. నవంబరు 14, 15 తేదీల్లో ఏపీలో సీఐఐతో కలిసి సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ సదస్సుకు సింగపూర్ ప్రతినిధులను కూడా ఆహ్వానిస్తున్నామని చెప్పారు.

# తెలంగాణ హైకోర్టుకు నలుగురు అదనపు జడ్జిల నియామకం

తెలంగాణ హైకోర్టుకు నలుగురు అదనపు న్యాయమూర్తులు నియమితులయ్యారు. దేశంలోని పలు హైకోర్టులకు చెందిన 19 మంది న్యాయమూర్తులు, అదనపు న్యాయమూర్తుల నియమకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. సుప్రీంకోర్టు కొలీజియం పలువురు న్యాయవాదులు, జ్యుడీషియల్ ఆఫీసర్లను న్యాయమూర్తులుగా, అదనపు న్యాయమూర్తులుగా నియమించాలని సిఫార్సు చేసింది. దీనికి రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు.ఈ మేరకు కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ప్రకటన విడుదల చేశారు. నియామకం పొందిన 19 మందిలో తెలంగాణ హైకోర్టుకు నలుగురు అదనపు న్యాయమూర్తులుగా గౌస్ మీరా మొహియుద్దీన్, చలపతిరావు సుద్దాల, వాకిటి రామకృష్ణారెడ్డి, గడి ప్రవీణ్ కుమార్ నియమితులయ్యారు. వీరితో పాటు మధ్యప్రదేశ్ హైకోర్టుకు ఏడుగురు న్యాయమూర్తులు, నలుగురు అదనపు న్యాయమూర్తులు, గౌహతి హైకోర్టుకు నలుగురు న్యాయమూర్తులు నియమితులయ్యారు.

# హైదరాబాద్‌లో చిరుత సంచారం..

తెలంగాణ రాజధాని హైదరాబాద్ నగరంలో చిరుతపులి సంచారం కలకలం రేపుతోంది. గోల్కొండలోని ఇబ్రహీంబాగ్ మిలిటరీ ప్రాంతంలో చిరుతపులి రోడ్డు దాటుతున్న దృశ్యాలు సీసీ కెమెరాకు చిక్కాయి. తారామతి వెనుక భాగం నుంచి మూసీ నది వైపు చిరుత వెళ్లినట్లు గుర్తించారు. ఈ విషయంపై అటవీశాఖ అధికారులు గోల్కొండ పోలీసులకు సమాచారం అందించారు. గత కొన్ని రోజులుగా మంచిరేవుల, నార్సింగి ప్రాంతాల్లో చిరుత సంచరిస్తున్నట్లు సమాచారం. గ్రేహౌండ్స్ ప్రాంతంలో అధికారులు నాలుగు బోన్లు, ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. అయితే, ఆ చిరుతపులి బోన్లకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతోంది. ప్రస్తుతం ఇబ్రహీంబాగ్ ప్రాంతంలో సంచరిస్తూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తమైంది.

# శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద ప్రవాహం

కర్ణాటక, మహారాష్ట్రలో భారీ వర్షాల కారణంగా కృష్ణానదిలో వరద ప్రవాహం కొనసాగుతోంది. సుంకేశుల, జూరాల నుంచి శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు వస్తోంది. ఈ ప్రాజెక్టుల నుంచి శ్రీశైలంకు 1,27,392 క్యూసెక్కుల వరద వస్తోంది. ప్రస్తుతం శ్రీశైలం ఔట్ ఫ్లో 1,40,009 క్యూసెక్కులుగా నమోదైంది. రెండు స్పిల్ వే గేట్ల ద్వారా 53,764 క్యూసెక్కుల నీరు నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 20వేల క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,930 క్యూసెక్కులు నీటిని విడుదల చేశారు.శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 882.40 అడుగుల నీటి మట్టం ఉంది. శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 201.12 టీఎంసీలుగా నమోదైంది.

# హైదరాబాద్‌లో చిరుత సంచారం..

తెలంగాణ రాజధాని హైదరాబాద్ నగరంలో చిరుతపులి సంచారం కలకలం రేపుతోంది. గోల్కొండలోని ఇబ్రహీంబాగ్ మిలిటరీ ప్రాంతంలో చిరుతపులి రోడ్డు దాటుతున్న దృశ్యాలు సీసీ కెమెరాకు చిక్కాయి. తారామతి వెనుక భాగం నుంచి మూసీ నది వైపు చిరుత వెళ్లినట్లు గుర్తించారు. ఈ విషయంపై అటవీశాఖ అధికారులు గోల్కొండ పోలీసులకు సమాచారం అందించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఆపరేషన్ మహాదేవ్ లో బస్మీ పటలమైన పహల్గం ఉగ్రవాదులు ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 28 ( నిజం చెపుతాం)భారత దేశ సార్వబౌమాధికారం దేశ ప్రజల ప్రాణాలపై దాడి చేస్తే ప్రతిస్పందన శివుడి మూడో కన్నుతో సమానమని ప్రపంచంలో ఎక్కడ ఉన్నా వారిని మట్టుబెట్టడమే నయా భారత్ యొక్క విలక్షణత అని కొనియాడిన సుదర్శన్ రెడ్డి సోమవారం ఉదయం జమ్మూ కాశ్మీర్ లోని హర్వాన్ ప్రాంతంలో నక్కిన ముగ్గురు పహల్గాం ఉగ్రవాదులను భారత సైన్యం మట్టు పెట్టడం ఆనందదాయకమని ఆయన పత్రికా ప్రకటనలో తెలిపారు..గతంలో ప్రపంచంలోని పేరేనిగన్నా అమెరికా ట్విన్ టవర్ పైన ఉగ్రదాడులను నిర్వహించిన వారిని మట్టుపెట్టడానికి అమెరికాలాంటి అగ్ర రాజ్యానికి దశాబ్దాల కాలం పట్టింది,కానీ నేటి భారత ప్రధాని మోడీ నేతృత్వంలో పహల్గాం దాడి జరిగిన రోజుల వ్యవధిలోనే ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా మట్టుపెట్టడం మట్టుబెట్టడ జరిగిందని,దానికి కొనసాగింపుగా నేడు ఆ ఉగ్రవాద దాడుల్లో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చడం జరిగిందని ఇది భారతీయ పౌరులుగా మనందరికీ వంద దీపావళులు వెయ్యి దసరాలతో సమానం అని ఆయన హర్షాన్ని వ్యక్తం చేశారు,

# మాడ్గుల తహసిల్దార్ కార్యాలయంలో ఏం జరుగుతుంది?

మాడ్గుల జులై 28 (నిజం చెపుతాం):మాడ్గుల తాహా సిల్దార్ కార్యాలయంలో ఎప్పుడు ఏం జరుగుతుందో అనే భయంతో మండలంలోని పలు గ్రామాల రైతులు భయాందోళనకు గురవుతున్నట్లు తెలుస్తుంది. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన తాహాసిల్దార్ల నిర్లక్ష్యం వలన అందుగుల, ఆర్కపల్లి,ఇర్విన్, అప్పారెడ్డిపల్లి,సుద్దపల్లి, నాగిల్ల రెవెన్యూ ఫరీదిలోని ఫిరోజ్ నగర్,నల్లచెరువు వీటితో పాటు ఇంకొన్ని గ్రామాలలో రైతులు తమ భూములు ఎప్పుడూ ఎవరి పేర్ల మీద మారుతాయో అనే భయాందోళనలో ఉన్నట్టు తెలుస్తుంది.మండలంలో కొంతమంది 'భూ' బకాసురులుగా ఏర్పడి గైరాన్, లావుని పట్టా, ఇనాం భూములను సంబంధిత రైతుల ప్రమేయం లేకుండానే ఇతరుల పేర్లపై మార్పిడి జరుగుతున్నట్టు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ విషయంపై సంబంధిత జిల్లా రెవెన్యూ




అధికారులు చొరవ చూపి ఆ భూములున్న రైతులను కాపాడాలని వేడుకుంటున్నారు.

# దాతలు ఆదుకోవాలని విజ్ఞప్తి

శేర్లింగంపల్లి కొండాపూడి డివిజన్ న్యూ హాఫీజ్ పెట్ జూలై 28 సోమవారం( నిజం చెపుతాం న్యూస్ )క్యాన్సర్ తో బాధపడుతున్న మొహమ్మద్ మహబూబ్ దాతలు తనపై కనికరించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు ఇండో అమెరికన్ హాస్పిటల్ మరియు ఎం.ఎన్.జే హాస్పిటల్ కు వెళ్లారు అక్కడ ఆపరేషన్ చేయడం వీలు కాదు అనేసి ఎందుకంటే అది నోట్లో ఆపరేషన్ చేయరా అని ప్లేస్ లో గడ్డలా మారింది దీని మూలంగా మొయినాబాదులో ఉన్న ధర్మానియా క్లినిక్ రిసెర్చ్ సెంటర్లో క్యాన్సర్ ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు తన జీవిత ఆధారమైన ఆటోను అమ్మేసి దాదాపు ఇప్పటివరకు మూడు లక్షలు ఖర్చు పెట్టారు ట్రీట్మెంట్ కి అయ్యే ఖర్చు మొత్తం ఆరు లక్షలు ఇంకా మూడు లక్షలు కావాల్సి ఉంది దాతలు మరియు ప్రభుత్వం తనపై కనుకరించి సహాయం చేయాలని వేడుకుంటున్నారు మహమ్మద్ మహబూబ్ కు ఇద్దరు అమ్మాయిలు ఒక అబ్బాయి స్కూల్ ఫీజు కట్ట లేనందున పిల్లలను స్కూల్ నుంచి తీసివేశారు గత ఆరు నెలలుగా ఇంటి అద్దె కూడా చెల్లించలేని పరిస్థితిలో ఉన్నాడు, ధర్మానియా క్లినిక్



రిసార్ట్ సెంటర్లో మొత్తం 16 కిమీ మరియు యాంటీబయోటిక్ ఇస్తామని అన్నారు మిగిలిన ట్రీట్మెంట్ కోసం ఇంకా మూడు లక్షలు అవసరము కావున దాతలు దయచేసి తనను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాడు నా యొక్క ఫోన్ పే గూగుల్ పే నెంబర్ 9603161154 దయచేసి మీకు తోచిన సహాయం చేయగలరు

# విజయవంతంగా విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్ర

శేరిలింగంపల్లి, జులై 28 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో విశ్వ బ్రాహ్మణ చైతన్య యాత్ర పేరుతో హైదరాబాద్ ట్యాంక్ బండ్ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహం దగ్గర నుండి శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం, కందిమల్లాయపల్లె, ఆంధ్ర ప్రదేశ్ వరకు 450 కిలోమీటర్లు పాదయాత్ర విజయవంతంగా జరిగిందనీ సంఘం సభ్యులు తెలిపారు. ఈ పాదయాత్ర ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జగన్మాత ఈశ్వరీ దేవి మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర శివకుమార స్వాములవారు, తెలంగాణ రాష్ట్ర మాజీ స్పీకర్ మధుసూదనా చారి, హైదరాబాద్ ఏసిపి కె కిరణ్ కుమార్, బాపట్ల జిల్లా బిజెపి అధ్యక్షులు కొండముది బంగారు బాబు లు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం పటాన్ చేరు నియోజకవర్గ అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి చారి,అఖిలభారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాధం, మధుచారి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ విశ్వకర్మలు అందరం




ఐకమత్యంగా ఉండాలని, మన ఐక్యతే మనకు బలమని, విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ అధ్యక్షుడు పుష్పగిరి ని మరియు పాదయాత్ర చేసిన వారి బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపి, ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో ఎందరో విశ్వకర్మలు పాల్గొన్నట్లు ఆయన తెలిపాడు.

# ఘనంగా వర్ధంతి

మాడ్గుల జులై 28 (నిజం చెపు తాం):మాడ్గుల మండల కేంద్రంలో స్వర్గీయ కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి విగ్రహం వద్ద సోమవారం రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ ఆధ్వర్యంలో ఆ మహనీయుని 6వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్, తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నేపాక (మిద్దె) రాములు, తాజా మాజీ ఎంపీటీసీ కొత్త పాండు గౌడ్,ముదేంటీ దేవయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లె జంగయ్య గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్



బాబా, యువ నాయకుడు సూదిని శరత్ రెడ్డి, సూదిని శ్రావణ్ రెడ్డి,గౌని అరవింద్ గౌడ్,ఎమ్మె శ్రీనివాస్ మసన విష్ణు,

# రోడ్డు వెడల్పునకు వ్యాపారస్తులు కూడా సహకరించాలి

**- ఘోర రోడ్డు ప్రమాదంలో తండ్రి, కూతురు మృతి%ౌ% ప్రజాప్రతినిధుల, అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆవేదన... పట్టణ నాయకుడు రఘునాథ్ యాదవ్**

షాద్ నగర్ జూలై 28( నిజం చెపుతాం)బీఒక గ్రామానికి కానీ ఒక పట్టణానికి కానీ ముఖ్య కూడలి అంటే అందరికీ పనికి వచ్చే విధంగా, అందరి అవసరాలు తీరేటట్లు ఉండాలి కానీ ఒక యమకూపంగా మారి నిరంతరం ప్రజల ప్రాణాలు హరించేటట్లుగా, ఎన్నో కుటుంబాలు రోడ్డు పాలు అయ్యే విధంగా, ఎన్నో కుటుంబాలు తమ ఇంటి పెద్ద దిక్కును కోల్పోయే విధంగా ఉండకూడదని పట్టణ యువ నాయకుడు రఘునాథ్ యాదవ్ మొన్న జరిగిన ప్రమాద సంఘటనలో తండ్రి, కూతురు దుర్మరణం పాలవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషాద సంఘటన స్థానికంగా తీవ్ర ఉద్వేగానికి దారి తీసిందని అన్నారు. లిఈ అకాల మరణాలకు కారణభూతులు ఎవరు?తరచూ ముఖ్య కూడలి(చౌరాస్తా) ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ, పట్టణ ముఖ్య కూడలి విషయంలో ప్రతిసారి నిర్లక్ష్యమే కొనసాగుతోంది. ఏదైనా సంఘటన జరిగినప్పుడు స్థానిక ప్రజలు స్పందించడం, దీనిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఒక కంటి తుడుపు చర్యగా మారిందే తప్పితే పూర్తి నివారణ దిశగా సంబంధిత అధికారులు ఎవరూ ముందుకు రాకపోవడం చాలా శోచనీయం. ఒకవైపు షాద్ నగర్ పట్టణంలో అనేక ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ నివసిస్తున్న వారి సంఖ్య ఎంతో విపరీతంగా పెరిగినప్పటికీ, జనాభాకు తగ్గట్టుగా రోడ్ల వెడల్పు కార్యక్రమం కానీ, ట్రాఫిక్ నియంత్రణ సరిగ్గా లేకపోవడం, ప్రజల కూడా ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడం, పాదచారులకు సురక్షిత మార్గాలు లేకపోవడంతో ఈ ప్రాంతం 'ప్రాణాంతకం'గా




మారిందిఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలిప్రజల ప్రాణాలకు విలువ ఉందా లేక అభివృద్ధి పేరుతో వేడుకలకే పరిమితమా ప్రజాప్రతినిధుల పని..?అఖిలపక్ష నాయకులు, సామాన్య ప్రజలు తరచూ ఈ సమస్యపై స్పందిస్తూ ఉన్నప్పటికీ, దీన్ని పట్టించుకునే పాలకవర్గం లేదన్న భావన ప్రజల్లో కలుగుతోంది.బీఆర్ఎస్ నేత నడి కూడా రఘునాథ్ యాదవ్ స్పందిస్తూప్రజాప్రతినిధులు స్పందించాలి%ౌ% పట్టణ అభివృద్ధి అంటే ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం కాదా%ౌ% ప్రజల ప్రాణాలను కాపాడే చర్యలు తీసుకోవడమే నిజమైన అభివృద్ధి అంటూ ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులు, ముఖ్య కూడలిలోని వ్యాపారస్తులు, ప్రతి ఒక్కరు ఈ విషయంపై తగిన చర్యలు తీసుకుని రోడ్డు వెడల్పునకు సహకరించి, ప్రమాదాలను నివారించి, పచ్చని కుటుంబాలు బుగ్గిపాలు కాకుండా కాపాడాలని, ప్రతి ఒక్కరివి ప్రాణాలే కాబట్టి, ఇలా కొన్ని ప్రాణాలు అర్ధాంతరంగా ముగిసిపోకుండా అందరూ తమ వంతు కృషి చేయాలని, ట్రాఫిక్ అధికారులు కూడా ఖచ్చితమైన మరియు కఠినమైన చర్యలు తీసుకుని నిర్లక్ష్యంగా వ్యవహరించే వాహనదారులపై, వాహనముల స్పీడ్ నియంత్రణ జరిగే విధంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు....

# మాడ్గులలో యూరియా కోసం రైతుల ఆందోళన

**- పట్టించుకోని వ్యవసాయ అధికారులు..**

మాడ్గుల జులై 28 (నిజం చెపుతాం): మండలంలో రైతులకు సరిపడ యూరియా సంచులు అందుబాటులో లేకపోవడంతో అడపదడపా పిఏసిఎస్ కార్యాలయానికి వచ్చే యూరియా సంచుల కోసం మండలంలోని రైతులు అక్కడకు వచ్చి స్టాక్ అయిపోతది అనే ఉద్దేశంతో సోమవారం ఆందోళన చేపట్టారు.మండలంలో యూరియా అన్ని గ్రామాలలోని ఫర్టిలైజర్ షాపులలో ఉండగా అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఉద్దేశంతో రైతులు పిఏసిఎస్ లో ప్రభుత్వ నిబంధనల మేరకే విక్రయిస్తుండడంతో మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఒక్క సారిగా ఎగబడ్డారు. వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం వల్లనే యూరియా కొరత ఏర్పడ్డట్టు మండలంలోని రైతులు



ఆరోపిస్తున్నారు.ఈ విషయంపై సంబంధిత జిల్లా ఉన్నత అధికారులు చొరవ చూపి మండలానికి సరిపడా యూరియా సరఫరా చేయాలని మండల రైతులు డిమాండ్ చేస్తున్నారు.ం

# మాడ్గుల కేజీబీవీలో స్పాట్ అడ్మిషన్లు

**- ఎస్ఓ సిహెచ్ రేఖ..**

మాడ్గుల జులై 28 (నిజం చెపు తాం):మాడ్గుల మండల కేంద్రంలోని కేజీబీవీలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ,బైపీసీలో ఖాళీగా ఉన్న సీట్లకు పదవ తరగతి ఉత్తీర్ణులైన బాలికల నుండి దరఖాస్తులు సేకరిస్తున్నట్లు ఆ పాఠశాల ఎస్ఓ సిహెచ్ రేఖ ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తిగల బాలికలు పదోవ తరగతి మెమో,టి సి,బోనాంఫైడ్,కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ కార్డు,పాస్ ఫోటో సైజ్ ఫోటోలతో పాఠశాలలో సంప్రదించాలని సూచించారు.ఇతర వివరాల కోరకు ప్రత్యేక అధికారి కాంటాక్ట్ నెంబర్ 6302715778 ను సంప్రదించాలని సూచించారు.

# రాజకీయ విలువలను బి ఆర్ ఎస్ పార్టీ దిగజార్చుతుంది - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**- బీజేపీ వంకర టింకర సమాధానాలు మానేసి బిసి బిల్లు ప్రవేశపెట్టాలి.**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ జులై 28( నిజం చెపుతాం )బీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... మంచి సంస్కృతి కి, విలువలకు, పోరాటానికి నిలయమైన తెలంగాణ గడ్డ అన్నారు. తెలంగాణ తెచ్చుకున్నది మీ లాంటి వారి రౌడీ ఇజం చూడటానికి కాదన్నారు. బి ఆర్ ఎస్ అధికారం కోసం చేసే ఆకృత్యాలు ప్రజలకు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుందన్నారు. తెలంగాణ వచ్చింది ఒక్క పార్టీ వల్లనో కాదన్నారు. ఎందరో బలిధానాల ఫలితమే తెలంగాణ అన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు చేసే ఆకృత్యలపై న్యాయపరంగా పోరాడతామన్నారు. బిసి కల కోసం 42% రిజర్వేషన్ పట్టుబట్టి ముఖ్యమంత్రి పోరాడుతున్నారు. బిల్లు చెయ్యాల్సిన బీజేపీ పార్టీ వంకరటింకార సమాదానలు చెబుతుందన్నారు. చేతనైతే పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టాలన్నారు.ఈ మీడియా సమావేశం లో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, తిరుపతి రెడ్డి, బస్వం అప్ప, బాలరాజ్, శ్రీను నాయక్,రఘు నాయక్, పురుషోత్తం రెడ్డి,ఖదీర్, రాజు తదితరులు పాల్గొన్నారు.





# శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాను

శేర్లింగంపల్లి జూలై 28 సోమవారం( నిజం చెపుతా%శీ% న్యూస్ ) టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ఈరోజు శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక నియోజకవర్గ ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను జోనల్ కమిషనర్ శ్రీ హేమంత్ భోర డే గారితో కలిసి చర్చించారుఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ గౌడ్,కిరణ్,సంగమేష్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..స్తున్నాను



# అంబర్ పెట్ డివిజన్ బాపునగర్ రఘునాథ్ నగర్ లో పర్యటించిన కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్





అంబర్పేట్: జూలై 28( నిజం చెప్పుతా ) ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక సమస్యలను ప్రజలని అడిగి తెలుసుకోవడానికి పర్యటించి బాపునగర్లో నూతన మ్యాన్ హోల్ ల నిర్మాణం త్వరగా చేపట్టి, అనంతరం నూతన సిసి రోడ్డుని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు మరియు ఓమర్ నగర్ లో పర్యటించి స్థానికంగా నూతన సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని స్థానికులు కార్పోరేటర్ దృష్టికితేగా సంబంధిత అధికారులతో మాట్లాడి, నూతన సిసి రోడ్డు ఏర్పాటుకు కావలసినటువంటి చర్యలు తీసుకోవాలని, అలాగే రఘునాథ్ నగర్ లో కృంగిపోయిన మ్యాన్ హోల్ స్థానంలో నూతన మాన్ హోల్ త్వరితగతిన ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారుఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ,వాటర్ వర్క్స్ ఇన్చార్జ్ నరసింహ,స్థానిక బస్తి పెద్దలు మహమ్మద్ అసాదుల్లా షరీఫ్, కాజా యూసుఫ్దిన్, సయ్యద్ ఖలీల్,షేక్ అహ్మద్,యూసుఫ్, మహమ్మద్ అబ్దుల్,లతీఫ్, సంతోషారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్ఠాత్మక పథకాల అమలులో వేగం పెంచాలి

**- క్షేత్రస్థాయిలో చురుకుగా పని చేయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 28 (నిజం చెపుతాం) ప్రతిష్టాత్మక ప్రభుత్వ పథకాల అమలు పక్కాగా జరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి ఆమె ప్రజల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, సమస్యలు పరిష్కరించాలని అన్నారు. అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, సంబంధిత శాఖల అధికారులు నిరంతరంప్రభుత్వ వసతిగృహాలు, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఎరువులు-విత్తనాల దుకాణాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, రేషన్ కార్డుల జారీ, వనమహోత్సవం, ఫీవర్ సర్వేలు, వెటర్నరీ క్యాంపులు, పీఎం ఆవాస్ యోజన వంటి కార్యక్రమాలను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో మండలాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పోలీస్ అధికారులు పర్యటించి పరిస్థితిని సమీక్షించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నివారణకు వైద్య, పంచాయతీ, మున్సిపల్ శాఖల మధ్య సమన్వయం అవసరమని చెప్పారు. బాధితులకు వెంటనే వైద్యం అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని స్పష్టం చేశారు. ప్రతి ఓపి రోగికి జ్వరాల పరీక్షలు చేయాలని, ముందస్తు వైద్యం అందించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి శుక్రవారం స్కూల్ డే నిర్వహించాలని, వంటకాలు మెనూ ప్రకారం తయారవుతున్నాయా, కూరగాయల నాణ్యత, వంట సరుకుల పరిశుభ్రత వంటి అంశాలను ప్రత్యేక అధికారులు పరిశీలించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతున్నదని, గ్రౌండింగ్ ప్రక్రియను మరింత ముమ్మరంగా చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కళాబృందం చే అవగాహన సదస్సు !!

**- స్థానిక ఎస్సై గొల్లపెల్లి అనూష**

జన్నారం,జులై 28,(నిజం చెపుతాం న్యూస్) రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశానుసారం జన్నారం మండల కేంద్రంలో ఆదివారం సబ్ఇన్స్పెక్టర్ గొల్లపెల్లి అనూష ఆధ్వర్యంలో కామన్ పల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా షి టీమ్స్, సైబర్ నేరాల పట్ల అవగాహన, రోడ్డు ప్రమాదాల నివారణ, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ డ్రైవింగ్,మారక ద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ సేవించి యువత పెడదారి పట్టొద్దని మహిళలు చిన్న పిల్లలపై జరుగు హత్య నేరాలు బాల్య వివాహాలు మరియు చిన్న పిల్లల పై జరిగే నేరాలపట్ల బరోసా షిటీం అవగాహన కల్పించడం జరిగింది.టోల్ ఫ్రీ నెంబర్ 1098 కాల్ మానవ అక్రమ రవాణా జరుగుతున్నా నేరాల పట్ల ఎస్సై అనూష అవగాహన కల్పించారు. మొదలగు అంశాలపై అత్యవసర సమయంలో డయల్ 100 కు సైబర్ నేరాలు నియంత్రణ తీసుకోవాల్సిన జాగ్రత్తలు టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఉపయోగం,సామాజిక అంశముల పైన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో తాజా%డ%మాజీ సర్పంచ్ పేరం మానస-శ్రీనివాస్ , స్థానిక పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

**నేతకాని సంఘం ఆధ్వర్యంలో ఎస్సైకి ఘన సన్మానం...**







పోలీసు బృందంతో అవగాహన సదస్సుకు వచ్చిన ఎస్సై గొల్లపెల్లి అనూష ను నేతకాని సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బోర్లకుంట వెంకటేష్,ఉపాధ్యక్షులు జునుగురు చంద్రశేఖర్, నేతకాని సంఘం పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయల అభివృద్ధి కోసం కృషి చేస్తా

**- తలమడుగు మండల కేంద్రం లోని గ్రంధాలయ సందర్శన**
**- నూతన గ్రంధాలయ భవనం నిర్మించాలని వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు**



తలమడుగు జులై 28 ( నిజం చెపుతాం ప్రతినిధి ): జిల్లా లో గ్రంధాలయల నిర్మాణానికి తన వంతుగా కృషి చేస్తానని జిల్లా గ్రంధాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య తెలిపారు సోమవారం తలమడుగు మండల కేంద్రం లోని గ్రంధాలయాన్ని మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి తో కలసి సందర్శించారు గ్రంధాలయం చైర్మన్ గా మొదటిసారి మండల కేంద్రానికి విచ్చేసిన ఆయనకు గ్రామస్తులు స్వాగతం పలికారు అనంతరం నూతన గ్రంధాలయం నిర్మించాలని వినతి పత్రం అందజేశారు ప్రస్తుతం గ్రంధాలయం యూత్ భవనం లో నడుస్తుందని గ్రంధాలయనీకి సొంత స్థలం ఉందని అందులో పర్మినెంట్ నూతన గ్రంధాలయం ను నిర్మించాలని కోరారు సానుకూలంగా విన్న చైర్మన్ త్వరలో నే నూతన గ్రంధాలయం నిర్మించడానికి చర్యలు తీసుకుంటాం అని అన్నారు అనంతరం ప్రైమరీ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీ ని సందర్శించారు ఈ సందర్బంగా మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి మాట్లాడుతూఉన్నత విద్యావంతుడు సౌమ్యులు అయినా మల్లెపూల నర్సయ్య జిల్లా గ్రంధాలయ చైర్మన్ కావడం చాలా సంతోషం అని తలమడుగు మండల కేంద్రానికి నూతన గ్రంధాలయ ఏర్పాటు చేస్తారనే నమ్మకం ఉందని అలాగే గ్రామాల్లో గల గ్రంధాలయలను అభివృద్ధి చెయ్యాలని కోరారు ఈ కార్యక్రమం మాజీ జడ్పీటీసీ బాబన్న పద్మకర్ రెడ్డి అభిరామ్ రెడ్డి సాంబాశివ్ ఇంద్రసేన రెడ్డి సీఈఓ శ్రీనివాస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వానికి ఏ ఐ ఎస్ ఎఫ్ అల్టిమేటం




**- విద్యాశాఖ మంత్రి లేకపోవడంపై తీవ్ర ఆగ్రహం: రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 28 (నిజం చెపుతాం)ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని (ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్) రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటై ఏడాది దాటినా ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం విచారకరమన్నారు. ఈ నిర్లక్ష్యం విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడి సుమారు సంవత్సరం కావస్తున్నా, కీలకమైన విద్యాశాఖకు పూర్తిస్థాయి మంత్రిని నియమించకపోవడంపై మణికంఠ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది విద్యారంగం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని ప్రశ్నిస్తోందని ఆయన అన్నారు.వేలాది మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ ఆలస్యం వారి ఉన్నత విద్యకు ఆటంకం కలిగిస్తోంది అని మణికంఠ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు కళాశాలలు, విద్యాసంస్థలు ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయని, ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు ఊరట కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్ల విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం జరుగుతోందని, ఇది విద్యారంగంలో అస్థిరతకు దారితీస్తోందని (ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్) అభిప్రాయపడింది.విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యం.. తీవ్ర ఆర్థిక భారంఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడంలో జాప్యం కారణంగా విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, ఇది వారి చదువుపై ప్రతికూల ప్రభావం చూపుతోందని మణికంఠ రెడ్డి పేర్కొన్నారు. "అనేకమంది విద్యార్థులు కళాశాలల నుంచి ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారు. కొందరు చదువు మానేసే పరిస్థితి కూడా వస్తోంది," అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగా ఉన్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఒక వరమని, దాని విడుదలలో జాప్యం వారిని నిస్సహాయ స్థితిలోకి నెడుతోందని (ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్) నాయకులు అన్నారు. ప్రభుత్వం ఈ సమస్యను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, విద్యార్థుల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాలు తమ ఆందోళనలను ఉధృతం చేస్తాయని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం క్షమించరాని నేరమని మణికంఠ రెడ్డి దుయ్యబట్టారుమంత్రుల ఇళ్ల ముట్టడి హెచ్చరిక: పోరాటానికి (ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్) సిద్ధం ప్రభుత్వం తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించకుంటే, రాష్ట్రవ్యాప్తంగా మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని మణికంఠ రెడ్డి తీవ్ర హెచ్చరిక చేశారు.విద్యార్థుల హక్కుల కోసం (ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్) వెనకడుగు వేయదు, ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంది," అని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో (ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్) స్టేట్ జాయింట్ సెక్రెటరీ రఘురాం, కార్యవర్గ సభ్యులు రమేష్, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్, ప్రధాన కార్యదర్శి కైలాష్, ఉపాధ్యక్షులు అస్లాం, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# గడువు చెల్లిన ఎరువులు అమ్మితే కఠిన చర్యలు



**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 28 (నిజం చెపుతాం)సారంగాపూర్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఎరువులు, విత్తనాల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు, రసీదు పుస్తకాలు తదితరాలను పరిశీలించారు. వానాకాలం సాగు సమయంలో రైతులకు ఎరువులు, విత్తనాల అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతుల అవసరాల మేరకు సరిపడే నిల్వలు ఉండేలా పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. రైతులను మోసం చేసే చర్యలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గడువు ముగిసిన, నాణ్యతలేని ఎరువులు లేదా విత్తనాలు విక్రయిస్తే సంబంధిత విక్రేతలపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ తనిఖీలో జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డులు పేదలకు వరం

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 28 (నిజం చెపుతాం)అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులను అందిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. హసోమవారం సారంగాపూర్ మండలంలోని కౌట్ల గ్రామ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డితో కలసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులు పేదలకు వరంగా మారాయన్నారు. సారంగాపూర్ మండలంలో 1425 కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. నిర్మల్ నియోజకవర్గంలో మొత్తం 10,325 కార్డులు మంజూరుతో పాటు 2000 పైగా రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం జరిగిందని తెలిపారు. ఇంకా అర్హులైన వారు మిగిలి ఉంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. హహహఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం అభినందనీయం అన్నారు. రేషన్ కార్డులు లేక ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు రానివారికి వెంటనే మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హఈఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ ఆది, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీకాంత్, ఇతర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# అటవీ ఆంక్షలు ఎత్తివేసి,భారీ వాహనాలకు అనుమతి ఇవ్వాలి

**- ఎర్రబెల్లి రఘునాథ్ - భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు**



జన్నారం,జులై 28,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండల కేంద్రంలో భారీ వాహనాల రాకపోకలకు అనుమతి ఇవ్వాలని సామాజికవేత్త బొమ్మ చారి బిజెపి ఎస్టి సెల్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బద్రి నాయక్ చేస్తున్న దీక్షను ప్రభుత్వం విరమింపజేయాలని భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రఘునాథ్ కోరారు.మండలంలో దీక్ష చేస్తున్న వారిని ఆయన కలిసి వారికి మద్దతుగా నిలిచారు.భారీ వాహనాలు రాకపోవడంతో మండలం అభివృద్ధి నిలిచిపోయే అవకాశం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జన్నారం మండల అధ్యక్షులు గుండవరపు మధుసూదన్ రావు,కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు బెడద గోపాల్,మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్,మాజీ మండల అధ్యక్షులు గోలి చందు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందవేని పవన్,బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# 'హరిహర వీరమల్లు'పై వైసీపీ ప్రచారం దుర్మార్గం

పవన్ కల్యాణ్ కథానాయకుడిగా ఇటీవలే విడుదలైన హరిహర వీరమల్లు చిత్రంపై జనసేన ఎమ్మెల్సీ నాగబాబు స్పందించారు. హరిహర వీరమల్లు చిత్రంపై వైసీపీ వాళ్లు చేస్తున్న ప్రచారం దుర్మార్గం అని అన్నారు. వైసీపీని, ఆ పార్టీ నేతలను ఏమనాలో అర్థంకావడం లేదని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం విషయంలోనూ వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని నాగబాబు జనసైనికులకు పిలుపునిచ్చారు. మరో 20 ఏళ్లు వైసీపీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదన్నారు. ఇక, తనకు పదవులపై ఎలాంటి ఆశ లేదని, జనసేన కార్యకర్తగా ఉండడానికే ఇష్టపడతానని ఆయన స్పష్టం చేశారు.

# ప్రతి గ్రామం ప్రతి పౌరుడు నేర నివారణలో భాగస్వామి కావాలి





**- మామడ మండలం కమల్కోట్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 28 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశాల మేరకు సోమవారం మామడ మండలం కమల్కోట్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అనుమతులు లేకుండా నడుపుతున్న 70 ద్విచక్రవాహనాలు, 01 ఆటోమొబైల్ వాహనాలు స్వాధీనం చేసుకొని, సంబంధిత నిబంధనల ప్రకారం జరిమానాలు విధించడమైనది. ఈ సందర్భంగా నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా మాట్లాడుతూ సైబర్ నేరాలు, ట్రాఫిక్ సమస్యలు,నిషేధిత మత్తు పదార్థాల వినియోగం, సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యత,మద్యం సేవనం, మైనర్ల చేత వాహనాల నడపడం వంటి సామాజిక మలినతలపై విపులంగా వివరణనిచ్చారు.అలాగే ఆస్తి సంబంధ నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం అని స్పష్టంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ ఏ ఎస్పీ రాజేష్ మీన తో పాటు, సోన్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి, మామడ ఎస్ఐ అశోక్, లక్ష్మణా చందా ఎస్ఐ శ్రీనివాస్, మిగతా పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా పశుసంవర్ధక శాఖ ఇంచార్జ్ మంత్రికి ఘన స్వాగతం పలికిన పొంగులేటి

పాలేరు, జూలై 28 ( నిజం చెపుతాం న్యూస్ )తన క్యాంపు కార్యాలయానికి తొలిసారి విచ్చేసిన వాకిటి శ్రీహరి కి ఘనస్వాగతం పలికిన పొంగులేటిఅన్నా రండి, హార్టీ వెల్కమ్ అంటూ తొలిసారి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన తెలంగాణ పశుసంవర్ధక శాఖ మంత్రి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్ చార్జి మంత్రిగా ఉన్న వాకిటి శ్రీహరికి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఘనస్వాగతం పలికారు. కొత్తగూడెం నియోజకవర్గ పర్యటనను ముగించుకుని తిరుగు ప్రయాణంలో హైదరాబాద్ వెళ్తున్న వాకిటి శ్రీహరిని తన క్యాంపు కార్యాలయానికి రావాలని మంత్రి పొంగులేటి ఆహ్వానించారు. తన ఆహ్వానం మేరకు విచ్చేసిన వాకిటి శ్రీహరికి శాలువా కప్పి మెమోంటోతో ఘనంగా పొంగులేటి సత్కరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా విశేషాలు మంత్రి పొంగులేటి శ్రీహరికి వివరించారు. పొంగులేటి



ఇచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించిన తదనంతరం తిరుగు ప్రయాణంలో శ్రీహరి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన ఆతిథ్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# పైసా ఖర్చు లేకుండా వైద్యం అందించండి..

**- కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యాన్ని ఆదేశించిన మంత్రి పొంగులేటి**

పాలేరు, జూలై 28 ( నిజం చెపుతాం న్యూస్ )ఆపదలోనూ నేనున్నా అని మరోమారు చాటుకున్నారుతెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. వైరా రోడ్డులోని ఎస్ఆర్ గార్డెన్స్ సమీపంలో ఆదివారం సాయంత్రం కారు ఢీకొన్న ప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనాల పై ప్రయాణిస్తున్న నలుగురు యువకులకు తీవ్ర గాయాలు అయ్యాయి.ఇదే సమయంలో కొత్తగూడెం నియోజకవర్గ పర్యటనను ముగించుకుని ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయానికి వస్తున్న మంత్రి పొంగులేటి ఆ ఘటనను చూసి కాన్వాయ్ ను ఆపారు. అధైర్య పడొద్దని, నేనున్నానని ప్రమాదంలో గాయపడిన యువకులకు భరోసా ఇచ్చారు. అక్కడే



ఉన్న ట్రాఫిక్ సీఐ సాంబశివరావును దగ్గరకు పిలిచి క్షతగాత్రులను త్వరగా కిమ్స్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. పైసా ఖర్చు లేకుండా మెరుగైన వైద్యం అందించాలని ఫోన్ ద్వారా వైద్యులను ఆదేశించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సాధారణ ప్రసవాలు జరగాలి

**- సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తం గా ఉండాలి**

**- డాక్టర్ బిందుశ్రీ నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ ప్రోగ్రాం ఆఫీసర్**

పాలేరు, జూలై 28 ( నిజం చెపుతాం న్యూస్) సోమవారం నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. బిందుశ్రీ ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.పీహెచ్ సి నందు జరుగుతున్నా సేవలు, వాక్సిన్, ల్యాబ్, ఫార్మసీ నందు రికార్డ్స్ ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రాబోయే సీజనల్ వ్యాధులు గురించి ముందుగా ప్రజలలో అవగాహన కల్పించాలి అన్నారు.ఈ సంజీవేణి మరియు తెలికాన్సంటెసన్ ప్రతి రోజు జరగాలని చేప్పారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సాధారణ ప్రసవలు జరగాలని అన్నారు.అందరూ హెడ్ క్వార్టర్స్ లలో ఉంటూ సమయపాలనా పాటించాలన్నారు.ఈ క్రింది అంశాలను అందరూ ఫాలో అవ్వాలని ఆదేశించనైనది. ప్రతి రోజూ గృహ సందర్శనాలు చేయాలని, గుర్తించిన ప్రతీ జ్వరం కేసులకు డెంగ్యూ ఆర్ డి టి కిట్ పరీక్ష నిర్వహించాలని, పాజిటివ్ వస్తే



వెంటనే పీహెచ్ సి కి పంపాలి. ప్రతీ జ్వరం కేసులను పూర్తీ తగ్గే వరకు 3నుండి 4రోజుల వరకూ ఫాలో అప్స్ చేయాలి. ప్రతీ జ్వరం కేసు కి ఆశా లెవెల్ లోనే డెంగ్యూ ఆర్ డి టి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు .ప్రతీ రోజు డ్రై డే యాక్టివిటీస్ చేయాలని, పంచాయతీ వారితో సమన్వయం చేసుకోవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అరుణాదేవి,ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు, స్టాఫ్ నర్స్ నాగరాజకుమారి, ఫార్మసిస్ట్ సత్యవతి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా ఇతర ఎరువులను సకాలంలో రైతులకు అందించాలి న్యూడెమోక్రసీ

**- ప్రైవేటు దళారులను నియంత్రించాలి సొసైటీల ద్వారా రైతులకు ఎరువులు అందించాలి**

**- గ్రామాలలో విష జ్వరాలు రాకుండా చర్యలు చేపట్టాలి**

**- సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్**

తిరుమలాయపాలెం జూలై 28 నిజం చెపుతాం న్యూస్,,తిరుమలయపాలెం మండల కేంద్రంలో ప్రజావాణిలో సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ మండల కమిటీ బృందం ఈరోజు అధికారులను కలవడం జరిగింది. మండలంలో వర్షాకాలం మొదలై పంటలకు సాగు చేసుకుంటున్న సమయంలో ఎరువుల దొరకక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వమే నేరుగా యూరియా ఇతర ఎరువులను సొసైటీల ద్వారా రైతాంగానికి అందించాలని ప్రభుత్వ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రైవేటు దళారులు ఎక్కువై అధిక రేట్లకు యూరియాను అమ్మకం చేస్తున్నారని వారిని తక్షణమే నియంత్రించి రైతులకు సరిపడా ఎరువుల బస్తాలు అందించాలని వారు కోరినారు. గ్రామాలలో పారిశుద్ధ్యం లోపించి విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉన్నందున మండలంలో ప్రతి గ్రామంలో ఫాగింగ్,బ్లీచింగ్, హెల్త్ క్యాంపులు



నిర్వహించి విష జ్వరాలు రాకుండా అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మండలంలో చెరువులపై అలుగులను నిర్మించాలని గతంలో కోరినాము మరియు రోడ్లు తెగిపోయి రవాణా వ్యవస్థకు ఇబ్బందులు కలుగుతున్న కూడా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని తక్షణమే రోడ్ల మరమ్మతులు చేపట్టి అలుగులపై బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్స్ తోని కూడిన వినతి పత్రాన్ని ప్రజావాణిలో న్యూడెమోక్రసీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ డివిజన్ నాయకులు అచ్చా ఉప్పలయ్య, గొర్రెపాటి వీరస్వామి, పోలిపొంగు నాగయ్య, పేరు వెంకటేశ్వర్లు, పెంటయ్య, షబ్బీర్ ,మల్సూర్, రమేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మల్లు నందిని విక్రమార్క



**- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**

**- డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

పాలేరు, జూలై 28 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో రేషన్ కార్డులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఇందిరమ్మ పాలన ప్రజాపాలనలో ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ఈ ప్రభుత్వం తీసుకువస్తుందని పేర్కొన్నారు. వేల కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన ఘనత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు దక్కిందన్నారు.మహిళలకు ఉచిత బస్సు, రూ.500/-కి గ్యాస్, విద్యుత్ సబ్సిడీ, పేదలకు ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం, రేషన్ కార్డులు, రైతులకు బోనస్, రుణమాఫీ, విద్య,వైద్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ రా.


# ముదిగొండలో సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ..

పాలేరు, జూలై 28 ( నిజం చెపుతాం న్యూస్ ) తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు మండల కేంద్రమైనా ముదిగొండ గ్రామానికి చెందిన మల్లారపు సుజాత రూ. 30,000/- రూ. లు, మందడపు రాములమ్మ 25,000/-రూ. లు, విరపనేని సురేందర్ 17,500/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కులను సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు ఉసికల రమేష్ గ్రామ శాఖ అధ్యక్షులు మందరపు ఉపేందర్ రావు, బిసి సెల్ అధ్యక్షులు బురుగుశ్రీను, మండల సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కొమ్ము నర్సింహా రావు, యువ నాయకులు వేల్పుల హరికృష్ణ, లబ్ధిదారులు, ప్రజలు, తదితరులు



పాల్గొన్నారు.

# ఎరేవంత్ రెడ్డి పరిపాలనలో, మంత్రి నియోజకవర్గంలో అభివృద్ధి చెందని గ్రామం ముజాహిద్ పురం




**- ఫస్ట్ పోలింగ్ బూత్, సు ద్ధ వాగు తండా గ్రామపంచాయతీ,**

**- మండలంలో పేరుకే గ్రామం, అభివృద్ధి శూన్యం,**

**- మంత్రి, వస్తుంటారు పోతుంటారు, గ్రామాన్ని మాత్రం పట్టించుకోడు**

తిరుమలాయపాలెం జులై 28 నిజం చెపుతాం న్యూస్,,ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో, ఓ వింత గ్రామం, ముజాహిద్ పురం, గ్రామాన్ని గుర్తించాలంటే, అక్కడ అధికారులకు కనపడేది ఇసుక మాఫియా ఒక్కటే, రాజకీయ నాయకులకు ఓట్లు ఎన్ని మెజార్టీ వచ్చాయి అన్నది, ముఖ్య వాళ్లకి, సిసి రోడ్ల నిర్మాణం కొరకు, వస్తుంటారు పోతుంటారు, అంతే తప్ప, వారి అభివృద్ధి పనులు తప్ప గ్రామానికి అభివృద్ధి చేసిన నాయకుడు ఎవరూ లేరు, ఆ గ్రామంలో ఇంకొకటుంది, బుడ బాబులు నాది పెత్తనం, మాదే అధికారం, చెప్పుకుంటూ పోతారు తప్ప, వారు చేసిన అభివృద్ధి కూడా శూన్యమే, ఇలా చెప్పుకుంటూ పోతే పేరుకే సు ద్ధ వాగు తండా గ్రామ పంచాయతీ, ప్రజలు అవస్థ పడుతున్న పట్టించుకోని అధికారులు రాజకీయ నాయకులు, బస్సు సౌకర్యం శూన్యం, సిసి రోడ్లు ఒక్కడ ఉంటుంది మరొక కాడ ఉండదు, చెరువులో నీళ్లు లేక రైతులు పడుతున్న అవస్థలు, అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు పెద్ద ఆసుపత్రికి వెళ్లాలంటే, సైకిల్ మోటార్ల సహాయంతో, పోయే అవకాశం, పెద్దబడి కాకరవాయికి వెళ్లే స్కూలు పిల్లలు పడుతున్న అవస్థలు, ముసలమ్మ పింఛన్ల డబ్బుల కోసం పడుతున్న కోసలు, గర్భిణీలు సడన్గా ఏమన్నా అనుకోని పరిస్థితుల్లో ఏమైనా జరిగితే, లబో దీపం మొత్తుకుంటున్న ప్రజలు, ఆకాల వర్షాల వల్ల, డ్రైనేజీ కాలవలు లేక ఇంట్లో నుంచి వెళ్తున్న నీళ్లు, దరిద్రం అంటే ఏంటో కళ్ళ ముందు చూస్తున్న గ్రామం ముజాహిద్ పురం గ్రామం రాజకీయ నాయకులు గ్రామాన్ని ఓట్ల కోసం వచ్చి మాట్లాడుతున్న మాటలు, ఇప్పుడు నిలబెట్టుకుంటే, చాలా బాగుంటుంది ఏమో, పార్టీ మీద నెల కన్నా లేనోడు, ఊరి కోసం అభివృద్ధి చేస్తాడా, బుడా బాబులకు, మంత్రి గారికి మా ఊరి సమస్యలు తెలియపరచాలని హెచ్చరి స్తున్న గ్రామస్తులు,

# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

బోనకల్,జూలై 28,నిజం చెపుతాం : మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామానికీ చెందిన చట్టు మాధవి అనారోగ్య సమస్యతో బాధపడుతూ ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స తీసుకున్న తర్వాత సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవడంతో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక శాఖమంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతో మంజూరైన 60వేల రూపాయలు విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్




నాయకులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పిట్టల నాగేశ్వరరావు,ఉసికల రమేష్,గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉసికల సురేష్,గ్రామ కాంగ్రెస్ పార్టీ పిట్టల దుర్గారావు,దేగల వేలాద్రి,యూత్ కాంగ్రెస్ నాయకులు జేవి రత్నం స్వయంగా లబ్ధిదారుని ఇంటికి వెళ్లి అందజేశారు.సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని,మేలు చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ప్రజా ప్రభుత్వాన్ని మర్చిపోరాదని లబ్ధిదారులకు వారు సూచించారు.

# ఆక్రమణకు గురైన పంట కాలువను పునరుద్ధరించండి

**- సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు**




బోనకల్: జూలై 28,నిజం చేపుతాంబీమండల కేంద్రంలోని శ్రీ దుర్గ పిక్చర్స్ ప్యాలెస్ పక్కన ఆక్రమణకు గురైన పంట కాలువను పునరుద్ధరించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రజావాణి ప్రత్యేక అధికారులు మద్దెల రమాదేవి కి వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. బోనకల్ గ్రామంలోని పంట పొలాలకు సాగర్ నీటిని అందించేందుకు దుర్గ పిక్చర్స్ ప్యాలెస్ పక్కన పంట కాలవ ఉందని, ఆ పంట కాలవ కొన్ని సంవత్సరాల నుంచి బోనకల్ గ్రామ రైతులకు సాగర నీటిని అందిస్తుందన్నారు.హౌ ఆ సాగర్ కాలువను కొందరు ఆక్రమించుకొని అక్రమ కట్టడాలు నిర్మించారని, ఈ విషయంపై రైతులు గత కొన్ని రోజులుగా మండల అధికారులకు ఫిర్యాదు చేయడం, నిరసన తెలపడం చేసిన నీటిపారుదల శాఖ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. పంట కాలవ ఆక్రమించి అక్రమ కట్టడాల నిర్మించడం వలన ఆ కాలువ నుంచి కింద భాగానికి సాగర్ నీరు వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సాగర్ అనుబంధ పంట కాలువల పై నిర్మించిన అక్రమ కట్టడాలు తొలగించాలని డిమాండ్ చేశారు. లేని యెడల తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏ ఐ కె ఎస్) ఆధ్వర్యంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కర రావు, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఆకె న పవన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల వారోత్సవాలు గ్రామగ్రామాన నిర్వహించండి

**- మావోయిస్టు పార్టీ బీకే-ఏఎస్ఆర్ డివిజన్ కమిటీ**

చర్ల జూలై 28(నిజం చెపుతాం) అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని మావోయిస్టు పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.మండల పరిధిలోని ఆర్ కొత్తగూడెం కేంద్రంగా మావోయిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీపేరిట బ్యానర్లు, కరపత్రాలు వెలిశాయి..నక్సల్బరీ బాటే దేశ విముక్తికి మార్గమని అందులో పేర్కొన్నారు.జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు అమరవీరుల వారోత్సవాలు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని అందులో పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మోడీ ప్రభుత్వంతో కలసి ఆపరేషన్ కగారంటూ మావోయిస్టులపై ఆదివాసి ప్రజలపై డ్రోన్ దాడులు చేస్తుందని అందులో పేర్కొన్నారు.ఏడాది 194 మందికి పైగా కామ్రేడ్ లు అమరులయ్యారని పేర్కొన్నారు... వారి త్యాగాలను



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్ట్)
భద్రాద్రి కొత్తగూడెం-అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ (బీకే ఏఎస్ఆర్)
జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను ఘనంగా జరుపుకుందాం!

స్మరించుకుంటూ గ్రామ గ్రామాన స్థూపాలు ఏర్పాటు చేసి నివాళులర్పించాలని లేఖలు కోరారు..

# అక్రమ కేసులు ఎత్తివేయాలి

**- బయ్యారం పరిశ్రమను మరిచిన**
**- కిషన్ రెడ్డి బండి సంజయ్ లు రాజీనామా చేయాలి**
**- రాష్ట్ర ప్రభుత్వం నిధులతో బయ్యారంలో ఉక్కు పరిశ్రమ స్థాపించాలి**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి డిమాండ్**




మహబూబాబాద్,జులై,28, టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్( నిజాం న్యూస్ ) బయ్యారంలో ఉక్కు పరిశ్రమ సాధనకై నాడు చేసిన పోరాటంలో భాగంగా నేడు మహబూబాబాద్ జిల్లా కోర్టుకు సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి సిపిఐ నాయకుడు మిరియాల మల్లికార్జున్ కోర్టుకు హాజరైనారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ తెలంగాణ హక్కు అయినా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ గురించి మాట్లాడని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్లు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో 8 మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉండి బయ్యారంలో ఉక్కు పరిశ్రమ స్థాపించడంలో విఫలమయ్యారన్నారు రాజీనామా చేసి వెంటనే ఢిల్లీలో కొట్లాడాలని డిమాండ్ చేశారు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవచూపి రాష్ట్ర ప్రభుత్వ నిధులతో తక్షణమే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ప్రారంభించేలా చొరవ చూపాలన్నారు లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పాలనలో.. గ్రామ పరిపాలన అస్తవ్యస్తం..

**- అంధకారంలో విద్యార్థుల భవిష్యత్..**
**-తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది కాంగ్రెస్ పార్టీనే..**
**-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు.. రేగా..**

చర్ల జూలై28 (నిజం చెపుతాం) కాంగ్రెస్ పాలనలో గ్రామ పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మండల కన్వీనర్ దొడ్డి తాతారావు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ పాలనలో అంధకారంలో విద్యార్థుల భవిష్యత్ ఏర్పడిందని అన్నారు మాయమాటలు చెప్పి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గద్దెనెక్కి తెలంగాణ రాష్ట్రాన్ని రెండు లక్షల కోట్ల రూపాయల అప్పలపాలు చేసిందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పరిపాలనలోనే కార్పొరేట్ ఆసుపత్రులు పల్లెల నుండి పట్నం వరకు ఏర్పాటు చేశారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వా నీకి ప్రజలు పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు. ఏ ఒక్క రంగాన్ని కూడా అభివృద్ధి పథంలోకి తీసుకురాలేదని తెలంగాణ ఉన్నతమైన రాష్ట్రమని అలాంటి రాష్ట్రాన్ని చిప్ప పాలు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి దమ్ము ధైర్యం ఉంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అఖిలపక్ష పార్టీలను కలుపుకొని కేంద్రం పై ఒత్తిడి తెచ్చి బీసీలకు రిజర్వేషన్ కల్పించే ఏర్పాటు చేయలని డిమాండ్ చేశారు అసలు బీసీలకు అన్యాయం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం మన్నారు. ఇష్టారాజ్యంగా ఇసుక రాంపులు మంజూరు చేసి కోట్లాది రూపాయలతో హెచ్చించి బీటీ రోడ్లు వేస్తే వాటిని ధ్వంసం చేస్తున్నారని. బ్రిటిష్ కాలం నాటి వంతెనలు కూలిపోతే ఇప్పటివరకు వాటి నిర్మాణాలు పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ మానె రామకృష్ణ. మండల కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్ టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు సోయం రాజారావు సీనియర్ పోలిన రామచంద్రరావు. పెనుమత్స సీతాపతి రాజు. ఎస్ డి



అజీజ్. కాకి అనిల్ తడికల బుల్లబ్బాయి. అంబోజ్ సతీష్. తోటపల్లి మాధవరావు గోరంట్ల వెంకటేశ్వర్లు. గొర్ల రాజబాబు తుర్రం రవికుమార్ కారం కన్నారావు. గణేష్ కొంబత్తిని రాము బట్ట విజయ్ కట్టం కన్నారావు రట్నాల శ్రీరామ్మూర్తి దినసరపు భాస్కర్ రెడ్డి. సంతపురి సతీష్ కుక్కడపు సాయి గాదెం శెట్టి కిషోర్ ఆలం బ్రహ్మానాయుడు పాగా రాంప్రసాద్ తడికల చందు మురళి. మైపా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# నిజాయితీని చాటుకున్న ఆర్టీసీ కానిస్టేబుల్ రమేష్




రామగుండం జూలై 28, (నిజం న్యూస్)27.7.2025 రోజున గోదావరిఖని బస్టాండ్ లో..సమయం రాత్రి తొమ్మిది గంటల పది నిమిషాలకి గోదావరిఖని నుండి హైదరాబాద్ వెళ్లే సూపర్ లగ్జరీలో..ముష్క సిరివెన్నెల వయసు 24 సంవత్సరాలు అనే ప్రయాణికురాలు,నాలుగో నెంబర్ ప్లాట్ఫారం వద్ద తన బ్యాగ్ ని మర్చిపోయి సూపర్ లగ్జరీ సర్వీస్ నెం 7100 అను బస్సులో తను హైదరాబాదు వెళ్లే క్రమంలో..తన బ్యాగును మర్చిపోయింది. స్థానికంగా ఉండే వాళ్ళ రిలేటివ్ కి సమాచారం ఇవ్వడంతో..అతను కంట్రోల్ రూమ్ వద్దకి వచ్చి మా రిలేటివ్ బస్టాండ్ ఆవరణలో తన బ్యాగు మర్చిపోయి బస్సు ఎక్కింది.అందులో ఐదు వేల రూపాయలు,ఒక మొబైల్ ఫోను మర్చిపోయి,బస్సు ఎక్కే క్రమంలో..మర్చిపోయింది అని, సమాచారం ఇవ్వడంతో..అప్పటికే ఆ బ్యాగు ప్యాసింజర్ మర్చి పోయారేమోనని,ఆర్టీసీ కానిస్టేబుల్ రమేష్ కంట్రోల్ రూమ్ లో ఇవ్వడం జరిగింది.ఆ బ్యాగు తిరిగి వాళ్ళ ఫ్యామిలీ మేబర్ కి ఇవ్వడం జరిగింది.ఆ అమ్మాయితో ఫోన్ కాల్ లో మాట్లాడి,తన బ్యాగే అని కన్ఫామ్ చేసుకున్నా తర్వాత ఇవ్వడం జరిగింది.నిజాయితీని ఆర్టీసీ చాటుకున్న కానిస్టేబుల్ రమేష్ ను పలువురు అభినందించారు.

# లైట్ల పనులు ప్రారంభించిన చైర్మన్



జడ్చర్ల జులై 28, (నిజం చెపుతాం) జడ్చర్ల మున్సిపాలిటీలో రైల్వే అండర్ బ్రిడ్జి నుండి రాత్రిపూట వెళ్లే ప్రజలు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని లైట్లు వేయడానికి మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి 8 లక్షల రూపాయలు కేటాయించి సోమవారం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత .ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పాలాది సారిక ,కౌన్సిలర్లు నందకిషోర్, ఉమా శంకర్,రమేష్,ఉమాదేవి,కుమ్మరి రాజు,ప్రశాంత్ రెడ్డి,రహీం,మరియు కాంగ్రెస్,టీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు పాల్గొన్నారు.

# ఇసుక లారీల తాకిడి.. రహదారులు ధ్వంస

**-వాహనదారులకు ప్రాణ సంకటం..**
**-జిల్లా కలెక్టర్ స్పందించాలి..**
**బి జెపి. ఆధ్వర్యంలో ధర్నా..**





చర్ల జూలై 28( నిజం చెపుతాం) మండల కేంద్ర లో కోట్లాది రూపాయలు హెచ్చించి రోడ్ల నిర్మాణాలు చేపడితే రహదారులు ఇసుక లారీల తాకిడికి ద్వంస మవుతున్నాయి. దీంతో వాహనదారులకు ప్రాణ సంకటంగా మారింది మండలంలోని గుంపెనగుడం వద్ద బీటీ రోడ్డు మోకాల్లోతు గుంతలు ఏర్పడ్డాయి. రోజువారీగా సుమారు వందలాది లారీలు బరువుతో వెళ్తుంటే రహదారులు నాశనమవుతున్నాయని .బీజేపీ మండల అధ్యక్షుడు నూప రమేష్. అన్నారు ఈ సందర్భంగా సోమవారం గుంపెన గూడెం గ్రామం సందర్శించి గ్రామస్తుల తో కలిసి బిజెపి ఆధ్వర్యంలో రాస్తా రోకో కార్య క్రమం నిర్వహించారు. దీంతో వాహనాలు నిలిచిపోయాయి ఈ సందర్భంగా బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు నూప రమేష్ మాట్లాడుతూ మండలం లోని ప్రధాన రహదారులు వర్షాలకు కొట్టుకొని పోయి రోడ్లన్నీ మోకాళ్ళ బంటి గోతులు ఏర్పడ్డాయని అన్నారు గుంతల్లో వర్షపు నీరు చేరి గుంతలు కనిపించకపోవడంతో వాహనదారులకు ప్రాణ సంకటంగా మారిందని అన్నారు ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని ఈ రోడ్ల పై వాహనదారులు ప్రయాణం చేయాల్సి వస్తోంది. ప్రమాదాలు జరిగితే బాధ్యులు ఎవరని ప్రశ్నించారు నిత్యం ఇసుక లారీలు ద్విచక్ర వాహన దారులు ఆటోలు. బస్సులతో పాటు ఈ రహదారి పై ప్రయాణిస్తూ ఉండడంతో నాణ్యతగా ఉన్నా రహదారి పూర్తిగా పాడైపోయిందని ఆరోపించారు జిల్లా కలెక్టర్ స్పందించి భద్రాచలం నుండి ఎదిర గుట్టల వరకు ప్రధాన రహదారి మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్య వర్గ సభ్యులు గునూరి రమణ. జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబా ఫహీ%శీ%. ప్రధాన కార్యదర్శి ఇర్ప సుబ్బారావు. ముత్తారపు శ్రీనివాసచారి చింతూరి. విశ్వనాథం. వెంబడి హరినాథ్. కుప్పా మాధవరావు. గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్. బిఆర్ఎస్ పార్టీలు దొందు దొందే...

**-ప్రజలను మోసం చేసి గద్దెనెక్కాయి..**
**-బీఎస్పీ మండల అధ్యక్షులు కొండ చరణ్..**

చర్ల జులై 28( నిజం చెపుతాం) కాంగ్రెస్ బి.ఆర్.ఎస్ పార్టీలు దొందు దొందేనని ప్రజలను మోసం చేసి గద్దెనెక్కాయని డిఎస్పి మండల అధ్యక్షుడు కొండ చరణ్ ఆరోపించారు. ఈ సందర్భంగా సోమవారం మండలంలోని లింగాపురం సెక్టార్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూగోదావరి పరివాహక ప్రాంత ప్రజల సమస్యలను పట్టించుకోని బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను రానున్న ఎన్నికల్లో ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించడం ఖాయమన్నారు బీఎస్పీకి ప్రజలు అధికారం ఇవ్వడం ద్వారానే గోదావరి పరివాహక ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరింపబడతాయి అన్నారు గోదావరి పరివాహక ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరించడంలో గతంలో రెండు సార్లు గద్దెనెక్కిన బిఆర్ఎస్ ప్రభుత్వం వెలగబెట్టిందేమి లేదని ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ విఫలమయ్యాయని స్థానికంగా బిఆర్ఎస్ పార్టీ నాయకత్వానికి సిగ్గులేదని కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి సోయలేదని విమర్శించారు. 10 సంవత్సరాలు పరిపాలన వెలగబెట్టినప్పుడు బిఆర్ఎస్ పరిష్కరించలేని సమస్యలను అదే బిఆర్ఎస్ నాయకత్వం ఇప్పుడు కాంగ్రెస్ నీ ఆ సమస్యలు పరిష్కరించమని కోరడం సిగ్గు లేదని విమర్శించారు ఎన్నేళ్లు పరిపాలించిన ప్రజా సమస్యల పరిష్కరించలేనటువంటి కాంగ్రెస్ నాయకత్వం ఉన్నదని ధ్వజమెత్తారు. ఈ రెండు పార్టీలకు ప్రజలు



అధికారం ఇవ్వడం అనేది ఈ ప్రాంతానికి శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు వరద బాధితులకు ఐదు సెంట్లు ఇంటి స్థలం ఇస్తానని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చిందని అది ఇప్పటివరకు నెరవేర్చలేదని అన్నారు కరకట్ట ప్రతిపాదన పెట్టి కోరేగడ్డ భూములను ముంచే దిశగా గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిందని అన్నారు తమ స్వార్థ ప్రయోజనాల కోసం కరకట్ట నిర్మాణం కాకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యే పోదెం వీరయ్య నాడు కరకట్టని కట్టనీయకుండా నిలిపివేశాడని దాని కారణంగా వరద తీవ్రతమై ప్రజలు మరిన్ని ఇబ్బందులు పడేటువంటి పరిస్థితి ఏర్పడిందని అన్నారు వరదలు వచ్చి ప్రతి సంవత్సరం ప్రజలు హరివాస పడుతున్న ఇప్పటివరకు ఈత వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించలేదని అన్నారు చిత్తశుద్ధి లేనటువంటి ఈ పార్టీలను రానున్న ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని గోదావరి పరివాహక ప్రాంత సమస్యలు పరిష్కరించాలని లక్ష్యంగా పనిచేస్తున్న బీఎస్పీ పార్టీకి ప్రజలు అధికారం ఇవ్వాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి సామల ప్రవీణ్ పార్టీ మండల కోశాధికారి చెన్న0 మోహన్ పార్టీ ఈసీ మెంబర్ పార్టీ లింగాపురం సెక్టర్ అధ్యక్షులు కొండ కౌశిక్ లింగాపురం సెక్టర్ ప్రధాన కార్యదర్శి పంబి కుమారి లింగాపురం సెక్టార్ కార్యదర్శి పరవ లక్ష్మణ్ లింగాపురం సెక్టర్ కార్యదర్శి లక్ష్మి, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.ూూ

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి..



## - అదనపు కలెక్టర్ డి.వేణు

రామగుండం జూలై 28,( నిజం న్యూస్)అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి, దరఖాస్తులను స్వీకరించారు. గోదావరిఖని.ఎన్టీఆర్ నగర్ కు చెందిన,సామాజిక కార్యకర్త బి.వంశీ కృష్ణ గోదావరిఖనిలో గల్లీకి ఒక్క బెల్టు షాపు కొనసాగుతుందని, ఆర్టిఐ లో తనకు తప్పుడు సమాచారం అందించారని, మున్సిపల్ కార్పొరేషన్ పర్యాటక కేంద్రాలు పర్మిట్ రూమ్ లు ఉండకూడదు అనే ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా రామగుండం కార్పొరేషన్ పెద్దపల్లి మంథని సుల్తానాబాద్ మున్సిపాలిటీలో వైన్ షాపులకు అనుబంధంగా భారీ విస్తీర్ణంలో పర్మిట్ రూములు ఏర్పాటు చేశారని,బెల్ట్ షాప్ లోను నిర్మూలించడంతోపాటు తప్పుడు సమాచారం అందించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ..దరఖాస్తు చేసుకోగా అబ్కారి శాఖ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.రామగుండం నగరం ఇందిరానగర్ కు చెందిన కల్లూరు వెంకటి తనకు తన ఇద్దరు ఆడపిల్లలు పట్టించుకోవడం లేదని, తనకు న్యాయం చేయాలని కోరుతూ,దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్డీవో కు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన బృందావన్ కాలనీ వాసులు తమ నివాసాల సమీపంలో ఉన్న రైస్ మిల్స్ బూడిద దుర్వాసన వెదజల్లే పొగను వ్యర్థ జలాలను నిర్లక్ష్యంగా విడుదల చేస్తున్నాయని, దీనివల్ల బృందావన్ కాలనీలో నివసించే ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని,తమ సమస్యకు పరిష్కారం చూపాలని కొరుతూ.. దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్డీవో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి



మహబూబాబాద్, జూలై.28 టౌన్ రిపోర్టర్, హెచ్ ప్రవీణ్ (నిజం న్యూస్) సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో రెవెన్యు అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ తో కలిసి గ్రీవెన్స్ లో ప్రజల నుండి వినతులు స్వీకరించారు ఈ సందర్భంగా సీరోలు మండలం కాంపెల్లిగ్రామానికి చెందిన పుల్సాని రజిత, పుల్సాని శశిరేఖ తమ భూమి పి.ఓ.బి లో ఉందని అట్టి దాని నుండి తీసివేసి తమకు న్యాయం చేయాలని కోరారుజిల్లా సి.ఐ.టి.యు ఉపాధ్యక్షులు బెస్ట్ అవేలబుల్ స్కీం ద్వారా ఎంపిక అయిన విద్యార్థులకు వెంటనే కార్పోరేట్ స్కూళ్ళలో అడ్మిషన్ ఇప్పించాలని, వారికి కావలసిన పుస్తకాలు, ఇతర వస్తువులు ఎలాంటి రుసుం లేకుండా ఇప్పించాలని కోరారుగార్ల మండలం మర్రిగూడెం,లోక్యాతండ కు చెందిన భూక్య కిషన్ తనకు ఉన్న భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుటకు సర్వే డిపార్ట్మెంట్ వారు అనుకూలంగా రిపోర్ట్ ఇచ్చినప్పటికీ అట్టి భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి అడ్డు పడుతున్నారని, తన భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుటకు పర్మిషన్ ఇవ్వగలరని కోరారునేరెడ గ్రామానికి చెందిన రైతులు గతంలో (1970-72) లో జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో అప్పటి ప్రభుత్వం సర్వే నెం.545/1 లో గల 4 ఎకరాల 14 గుంటల భూమిని 47 మందికి సుమారు 14 గుంటల చొప్పున ఇచ్చారని, ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదని, 2013-14 సం.లో మా పేర్లు రెవెన్యు రికార్డుల నుండి తొలగించారని అట్టి భూమి ప్రభుత్వ భూమి అని దుష్ప్రచారం చేస్తున్నారని తమరు మాకు న్యాయం చేయాలని కోరారుబయ్యారం మండల బయ్యారం గ్రామ పంచాయతీకి చెందిన సిరిగద్దె మంజుల తన భర్త ఇర్సులాపురం గ్రామ పంచాయతీ లో పనిచేస్తున్న క్రమంలో 2003 సం.లో మరణించారని తనకు ఎలాంటి జీవనాధారం లేదని తనకు బయ్యారం గ్రామ పంచాయతీలో నైట్ వాచ్ మెన్ పోస్ట్ ఇప్పించాలని కోరారు ఈ సందర్భంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ లో వివిధ శాఖలకు సంబందించి (169 ) వచ్చిన దరఖాస్తులను సంబందిత శాఖా అధికారులకు చర్యలకై ఆదేశించారు ఈ ప్రజావాణిలో జెడ్.పి సీ ఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఓ మధుసూధనరాజు, డి.ఎం.ఇండస్ట్రీ శ్రీమన్నారాయణ, మైనారిటీ డెవలప్మెంట్ అధికారి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ కృష్ణవేణి, ఇంచార్జ డి.డబ్ల్యూఓ శిరీష, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, మత్స్య శాఖ అధికారి వీరన్న, ఎల్.డి.ఎం. యాదగిరి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్,, భూభారతి కోఆర్డినేటర్ సురేష్, మండలాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 204 మొక్కలు నాటిన, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ నాయక్



రామగుండం జూలై 28, (నిజం న్యూస్) వన మహోత్సవంలో.. భాగంగా,సింగరేణి సిఎండి ఎన్.బలరామ్ నాయక్ కొత్తగూడెం బంగ్లోస్ ఏరియాలో.. సోమవారం స్వయంగా 204 మొక్కలను నాటారు.దీనితో ఆయన నాటిన మొక్కల సంఖ్య 19,775 కు చేరుకుంది. ఈ కార్యక్రమంలో.. డైరెక్టర్ ఈ %డ% మ్ డి.సత్యనారాయణ కె. వెంకటేశ్వర్లు డైరెక్టర్ ఆపరేషన్ ఎల్.వి సూర్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాతినిధ్యం వహించడమే కాక, ఉ ద్యోగులందరిలో.. పచ్చదనం పట్ల చైతన్యం కలిగించేలా ఈ కార్యక్రమం ఉ త్సాహభరితంగా జరిగింది. ప్రగతికి మెట్లు నినాదంతో ఎం.డి ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.రాబోయే తరాలకు ఆక్సిజన్ ఎంతో అవసరం ఉంటే ఎంతో మేలు చేస్తుంది అనే కృషి, సంకల్పంతో..ఎం.డి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.ఇది విజయవంతమైన కార్యక్రమమని తెలిపారు. ఇందులో ప్రతి వారి పాత్ర ఉండాలని వారు కోరారు.

# 100 పడకల ఆసుపత్రి ముందు వున్న ఇనుప బార్ గేట్లను, డివైడర్ ను తొలగించాలి.

## - భూపాలపల్లి జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ నాగుల అరవింద్




జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (నిజం చెపుతాం) జులై 28: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని100 పడకల ఆసుపత్రి లోపలికి వెళ్లాలంటే కలెక్టర్ ఆఫీస్ నుంచి యూటర్న్ తీసుకొని చుట్టూ తిరిగి రావాల్సిన పరిస్థితి ఉందని అని , పేషంట్స్ తీసుకొచ్చే వాహనదారులు, అంబులెన్సు ఇతర వాహనాలు చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారని అన్నారు. 15 నిమిషాల సమయం పైగా, ఆఫ్ కిలోమీటర్ పైగా తిరిగి తిరిగి వచ్చి ఆస్పత్రి లోపలికి వెళ్లాల్సి వస్తుందని అన్నారు. ఆసుపత్రి ముందు ఉన్న ఇనుప బార్ గేట్లను, డివైడర్ తొలగిస్తే సమయం వృధా కాకుండా మరియు పేషెంట్లకు కూడా ఇబ్బంది కాదు అని అన్నారు. డైరెక్ట్ గా ఆసుపత్రి లోపలికి వెళ్లి పోవచ్చని దీన్ని కలెక్టర్ , ఎమ్మెల్యే స్పందించి వాటిని తొలగించాలని నాగుల అరవింద్ కోరారు. ఒక్క ఐదు నిమిషాలు మనిషి ప్రాణాలను డాక్టర్లు కాపాడవచ్చు అని వారు గుర్తు చేశారు.

# ఇందిరమ్మ ఇంటి ముగ్గు కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్



జడ్చర్ల జులై 28, (నిజం చెపుతాం) సోమవారం మునిసిపాలిటీ పరిధిలోని 4 వార్డు లోని శివాజీనగర్ లోని పుల్ల రావు దేవికి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయింది దానికిగాను ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు ముగ్గు వేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోనేటి పుష్పలత మరియు 7 వార్డ్ కౌన్సిలర్ ఉమాదేవి మరియు టౌన్ ఇంచార్జ్ మీనాజుద్దీన్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఆవుల రాఘవేందర్ పెద్ది బాలక్రిష్ణ బజరంగ్ (బజ్జు) మధుసూదన్ రెడ్డి మరియు వార్డు సభ్యులు వార్డ్ ఆఫీసర్ అంజి కృష్ణయ్య మల్లికార్జున్ శివప్రసాద్ పాల్గొనడం జరిగింది.

# హెచ్ఐవి ఎయిడ్స్ పై క్వార్టర్లీ సమీక్ష సమావేశం

## -జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్



మహబూబాబాద్, జులై, 28, టౌన్ రిపోర్టర్, హెచ్ ప్రవీణ్( నిజం న్యూస్)సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయంలో హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ అద్యక్షతన క్వార్టర్లీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, హెచ్ఐవి నిర్ధారణ, చికిత్స, అవగాహన కార్యక్రమాల నిర్వహణ పట్ల ప్రతి అధికారి, సిబ్బంది బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు ఈ సమావేశంలో హెచ్ఐవి పాజిటివ్ కేసుల వివరాలు, వారు పొందే సేవలు, ఏ ఆర్ టి సెంటర్ల పనితీరు, టార్గెట్ గ్రూపులకు ( ఎఫ్ ఎస్ డబ్ల్యు , ఎం ఎస్ ఎం , టీజీ , మై గ్రానైర్స్ ) అందజేసే సేవలపై సమీక్ష నిర్వహించారు. ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, నిర్దిష్ట గమ్యాల ప్రకారం పనిచేయాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ,క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ కే జ్యోతి, క్లినికల్ సర్వీసెస్ ఆఫీసర్ సారయ్య, సిపిఓ మహేష్,ఐ సి టి సి స్టాఫ్ రమేష్, ఎన్జీవోస్, లింక్ వర్కర్స్ పాల్గొన్నారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు



జడ్చర్ల జులై 28, (నిజం చెపుతాం) శ్రావణమాస మొదటి సోమవారం సందర్భంగా మీనాంబరం శ్రీ పరుషవేదీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు శివలింగానికి అభిషేకం చేశారు ఎల్పట్టి వినమ్ కుమార్ .సంధ్యారాణి.వేదాన్సిక.అద్విత్ .అభిషేకం పూజలు నిర్వహించారు శివాలయం భక్తులతో కిటకిటలాడంది భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవాలయం కమిటీ సభ్యులు సౌకర్యాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో గోపాల్ ముదిరాజ్ పర్వతాలు ముదిరాజ్ రంగాచారి బుచ్చప్ప భానురీ శ్రీనివాసులు గుప్తా వెంకయ్య నరసింహులు గౌడ్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ అధిక ఛార్జీలపై భూపాలపల్లి ఆర్టీసీ డీఎం కి వినతి పత్రం




జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (నిజం చెపుతాం) జులై 28: భూపాలపల్లి ఆర్టిసి డిపో మేనేజర్ కి బిజెపి అర్బన్ అధ్యక్షులు గీస సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్టీసీ చార్జీలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం బిజెపి జిల్లా నాయకులు దొంగల రాజేందర్ మరియు గీస సంపత్ మాట్లాడుతూ కాటారం నుండి భూపాలపల్లి వరకు ఒక్క ప్రయాణికునికి 70 రూపాయల బస్ ఛార్జ్ తీసుకుంటున్నారని అన్నారు. కేవలం 23 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రయాణానికి 40 రూపాయలు తీసుకోవాల్సి ఉ ండగా అదనంగా 30 రూపాయలు ఎక్కువగా తీసుకుంటున్నారని అన్నారు. ఆర్టీసీ చార్జీలు తగ్గించేంతవరకు దశలవారీగా పోరాటం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో గీస సంపత్ కుమార్, ఆజంనగర్ మాజీ సర్పంచ్ శ్యామ్, కోరే సుధాకర్, తోట రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రమేష్ అండగా నిలవడం అభినందనీయం

## -తొర్రూరు ఎంఈఓ బుచ్చయ్య



తొర్రూరు జూలై28(నిజం చెప్పుతాం)ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు రమేష్ నాయక్ అండగా నిలవడం అభినందనీయమని తొర్రూరు ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు. మండలంలోని వెలికట్ట శివారు పెద్ద మంగ్య తండ గ్రామపంచాయతీలో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం ఆ గ్రామ మాజీ సర్పంచ్,శారద ఐటిఐ కళాశాల కరస్పాండెంట్ జాటోత్ శారద రమేష్ నాయక్ సహకారంతో పుస్తకాలు, నోట్ పుస్తకాలు, కుర్చీలను ఎంఈఓ బుచ్చయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు స్థానికులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. పాఠశాలకు బీరువా, రెండు ఫ్యాన్లు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన సంతోష్, పాఠశాలలో మొక్కలు అందించిన రవి నాయక్, పాఠశాల, గుడి భూమి దాత చిన్న మంగ్య లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నీరజ,పాఠశాల హెచ్ఎం మాలతి, ఉ పాధ్యాయురాలు ప్రేమ దీపిక,స్థానికులు జాటోత్ రవి నాయక్, జాటోత్ చిన్న మంగ్య, జాటోత్ సంతోష్ నాయక్, తుకారం,అంగన్వాడీ టీచర్లు శాంతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# సఫల్ భారతీయ కళారత్న పురస్కారం అందుకున్న రామతార



తొర్రూరు జూలై28 (నిజం చెప్పుతాం) మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన తెల్లారి రామ తార సఫల్ భారతీయ కళా రత్న పురస్కారం అందుకున్నారు.హన్మకొండలోని వాగ్దేవి కళాశాలలో సఫల్ భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాలువా కప్పి మెమొంటో పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రామ తార మాట్లాడుతూ తనకు సఫల్ భారతీయ కళారత్న పురస్కారం రావడం సంతోషంగా ఉందన్నారు. కుటుంబ సభ్యులు,స్నేహితులు, స్థానికులు ఆమెను అభినందించారు.

# బాధిత కుటుంబానికి భరోసా పందెం..



- హాస్పిటల్ ఖర్చులకోసం 5000 ఆర్థిక సహాయం..
- పందెం సుఖేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు ఏదుల గ్రామం

ఏదుల మండలం రిపోర్టర్ జూలై 28 (నిజం చెపుతాం)మాజీ వార్డు మెంబర్ సభ్యులు పిల్లెల్ల నాగరాజు వారి అమ్మకి ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోతే వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వారు హాస్పిటల్లో చెప్పి మెరుగైన వైద్యం అందించిన తర్వాత క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని, పలకరించి ఆ అవ్వకు ఖర్చుల నిమిత్తం తనకు తోచినంతగా ఏదుల కాంగ్రెస్ నాయకులు పందెం సుఖేందర్ రెడ్డి 5,000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏదుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ యాదవ్,బాలయ్య, మరియు రాము, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ను కలిసిన ప్రజా సంఘాల నాయకులు



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 28 (నిజం చెపుతాం) నేడు 28 ఏడో నెల రెండువేల 25 రోజున హైదరాబాద్ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కలిసిన తెలంగాణ ప్రజా సంఘాల నాయకులు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అంబేద్కర్ కళాభవనం అన్యక్రాంతమైతున్న సందర్భంగా మైనార్టీ భవన నిర్మాణానికి పర్మిషన్ వద్దని అక్కడ ఎలాంటి నిర్మాణం ముస్లింలు చేయరాదని ఆ స్థలం సబ్బండ ఎస్సీ 59 కులాల అన్నని ప్రజలకు ఉండాలని ఎస్సీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య ని కోరడం జరిగింది తక్షణమే రాష్ట్ర ప్రభుత్వానికి మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కి తమరు ద్వారా లెటర్ పంపాలని కోరినాం ఎస్సీ ఎస్టీ కమిషన్ వెంకటయ్య గారి సమక్షంలో కౌలు కళాకారులకు ఘోరమైన సన్మానం జరిగింది ప్రముఖ రచయిత ప్రభుత్వ టీచర్ హైస్కూల్ టీచర్ చింతకుంట కిరణ్ కుమార్, గౌరవ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఘనంగా సన్మానించారు. ప్రముఖ కళాకారుడు చదువు పైన పకృతి పైన పాట పాడినందుకు గంధం నాగరాజు ని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాడ్పర్తి ప్రముఖ టీచర్ ముచ్చుమారి సురేష్, ప్రభుత్వ టీచర్ కృష్ణయ్య ,దళిత సంఘాల నేత శంకర్ అనేకమంది ప్రముఖులు పాల్గొన్నారు.

# శివ కుమార్ మరింత ఉన్నత స్థానానికి ఎదగాలి



- ఫ్యామిలీ ఫ్రెండ్స్ అధ్యక్షులు రాగిరి చంద్రశేఖర్

తొర్రూరు జూలై28(నిజం చెప్పుతాం)రాయి పెల్లి శివకుమార్ మరింత ఉన్నత స్థాయికి ఎదిగి జీవితంలో సుస్థిర స్థానం సంపాదించుకొని, అందరికి ఆదర్శంగా నిలవాలని ఫ్యామిలీ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ ఆకాక్షించారు.ఫ్యామిలీ ఫ్రెండ్స్ కుటుంబ సభ్యులైన రాయిపెల్లి యాకయ్య కుమారుడు శివకుమార్ ఐఐటి పాట్నాలో సీటు సంపాదించడంతో సోమవారం శాలువా కప్పి మెమొంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో లెక్చరర్స్ యొక్క మార్గదర్శకత్వంలో ఒక ప్లానింగ్ ప్రకారంగా చదవడం వల్ల సాధ్యమైందనిఅన్నారు.రాబోయే కాలంలో నా తోటి మిత్రులకు వీలైనంతవరకు సహాయపడతానని,తనను గుర్తించి సత్కరించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకన్న, ఫ్రెండ్స్ మిత్రులు శ్రీధర్ రెడ్డి, పూర్ణచందర్ , పులి ముత్తిలింగం, యాక మల్లయ్య బొడ్డు రమేష్ యాకమల్లయ్య, మధుకర్ రెడ్డి, జలగం శ్రీనివాస్, శేను శ్రీనివాస్ ,పైండ్ల రాజు ,గొడిశాల రఘు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో గ్రీన్ఇండియా మిషన్ కార్యక్రమం

- ముఖ్య అతిథిగా హాజరైన ఉద్యానవన పరిశోధనా కేంద్ర సైంటిస్ట్ డాక్టర్ ప్రశాంత్.
- శుభాకాంక్షలు తెలిపిన శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏ జీ ఎం చేతన్.







మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 28,( నిజం చెబుతాను న్యూస్)మహబూబాబాద్ జిల్లా పట్టణంలోని కృష్ణ కాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాలలో ప్రతినెలా నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ ను ఘనంగా నిర్వహించగా ముఖ్యఅతిథిగా మల్యాల ఉ ద్యానవన పరిశోధనా స్థానం సైంటిస్ట్ డాక్టర్ ప్రశాంత్ మొక్కలు నాటి ప్రకృతిలో చెట్ల యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారని పాఠశాల ప్రిన్సిపాల్ మదార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండి మానవాళిని రక్షించే ప్రక్రియ మొక్కలు నాటడం” పై ఇచ్చే అవగాహన ఎంతో అభినందనీయం అన్నారు. గ్రీన్ ఇండియా మిషన్ పై జరిగిన డ్రాయింగ్ వ్యాసరచన పోటీలలో పాల్గొన్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్ మాట్లాడుతూ, ప్రకృతిని పరిరక్షించే విధంగా నీటిని వృధా చేయకుండటం, చెట్లనునరకకుండటం ,చెత్తకుండీలను వాడటం, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నివారణ తదితర అంశాలపై పూర్తిస్థాయి అవగాహనను పాఠశాలలో ఇస్తున్నామని అన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులను ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీ విద్య ప్రత్యేకంగా అభినందించారు. అలాగే స్టేట్ అకాడమిక్ కోఆర్డినేటర్ జయరాజు, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్లు కృష్ణారావు, పార్వతి, గౌతమి తదితరులు అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ మదార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, డీన్ నరేష్, సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం , ప్రైమరీ ఇంచార్జ్ ప్రవల్లిక, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ షాహానాజ్, టెన్త్ ఇంచార్జి మురళి ,ఏవో సుధాకర్, యాకయ్య, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

- బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు.





ఏటూరునాగారం(ములుగు) జులై28 నిజం చేపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మంగపేట మండలంలో విస్తృతంగా పర్యటన చేసిన ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మంగపేట మండలంలో కొత్తమల్లూర్ గ్రామంలో ఇటీవల వేడినీళ్లు పడి ఒళ్ళు కాలిపోయిన వర్షిత (12) ను మరియు మహిళా కార్యకర్తరాలు మాటూరి నిర్మల (37) ఇటీవల కిడ్నీ ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారినీ పరామర్శించి 5వేల రూపాయిలు ఆర్థిక సహాయం అందించారు.అనంతరం రాజుపేట గ్రామంలో నూతన లక్ష్మి నరసింహ లాడ్జ్ నీ ప్రారంభించరు, అదే విధంగా ములుగు యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి బడిశా నాగరమేష్ వారి నూతన గృహానికి వెళ్లి బడిశా నాగరమేష్ కు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారుఈ సందర్బంగా ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబులి మాట్లాడుతూ పార్టీ లో విబేధాలు ఉన్నాయి అని కొంతమంది యూట్యూబ్ ఛానల్ ద్వారా అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు, ములుగు జిల్లాలో ఎలాంటి విభేదాలు లేవని అందరం కలిసిగట్టుగా పనిచేస్తున్నామని ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు, కొంతమంది యూట్యూబ్ ఛానల్ వాళ్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు, ములుగు జిల్లాలలో బీఆర్ఎస్ పార్టీ పటిష్టంగా ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలని విభేదాలు సృష్టించాలని ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారు కావున బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరు నమ్మకండి అని అన్నారు, రాబోయే స్థానిక సంస్థలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ గ్రామ గ్రామానికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలని వివరించాలన్నారు, ఈ కార్యక్రమంలో %రాజూ% చైర్మన్ తోట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బడిశా నాగరమేష్ ,జిల్లా నాయకులు యడ్లపల్లి నర్సింహా రావు, పిఏసిఎస్ చైర్మన్ కూనూర్ అశోక్ గౌడ్ , కాకులమర్రి ప్రదీప్ రావు తాటికృష్ణ, తుమ్మ మల్లారెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి ,పార్టీ నాయకులు చిలకమర్రి రాజేందర్,చిట్టీమల్ల సమ్మయ్య, కర్రీ శ్యాంబాబు,, నూతిలకంటి ముకుందం, గాదె శ్రీనివాస్ చారి, పూజారి శ్రీనివాస్ , సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు,దంతానపల్లి నరేందర్, యలవర్తి శ్రీనివాస్,కర్రీ శ్రీను, నిమ్మగడ్డ ప్రవీణ్, రాజమల్ల సుకుమార్, గుండారాపు రమేష్, హుస్సేన్, రాజసాహెబ్, బడిశా నవీన్, రమేష్, కొమరం చంటి,, కుదురుపాక చిట్టిబాబు, తాడూరి రఘు , మండల యూత్ అధ్యక్షులు గుమ్మలా వీరాస్వామి,గ్రామ కమిటీ అధ్యక్షులుఅధ్యక్షులు,చదలవాడ సాంబశివరావు,ఎగ్గడి అర్జున్,రూప భద్రయ్య, మునిగెల సాంబులు,రొడ్డ సుదర్శన్,మహిళలు సరిత,కృష్ణవేణి, నాగ, సోషల్ మీడియా వారియర్స్ గుడివాడ శ్రీహరి, మునిగెల నరేష్, కర్రీ రామ్మోహన్, గందం కిషోర్ , కుమ్మరి చంద్రబాబు, జాడి భోజరావు, అంజన్ రావు, ఎండి ముస్తఫా, వావిలాల కిషోర్,తదితరులు పాల్గొన్నారు,

# భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి







- ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి ఎఫ్సిడిఎ కమిషనర్ కె. శశంకా.

ఏటూరునాగారం(ములుగు) జులై28 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న వరద నేపథ్యంలో జిల్లా అంతటా అప్రమత్తంగా ఉండాలని ఉ మ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి ఎఫ్సిడిఎ కమిషనర్ కె. శశంకా సూచించారు.సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి ఎఫ్సిడిఎ కమిషనర్ కె. శశంక ములుగు జిల్లా పర్యటనలో భాగంగా ఐ టి డి ఏ, ఏటూరు నాగారం సమావేశమందిరంలో ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా, ఎస్పీ శబరిష్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఏ ఎస్ పి శివం ఉ పాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలసిఅధికారులతో భారీ వర్షాలు, వరదల పై సంసిద్ధత సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ఎఫ్సిడిఎ కమిషనర్ కె. శశంకా మాట్లాడుతూ భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న వరద వల్ల ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా జిల్లాలో గోదావరి, జంపన్న వాగు ప్రవాహ ప్రాంతాలు ప్రమాదాలు జరిగేందుకు ఎక్కువ ఆస్కారం ఉన్నందున, ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టినికేంద్రీకరించాలని అన్నారు. గోదావరి, జంపన్న వాగు, రామప్ప, లక్నవరం పరీవాహక ప్రాంతాలతో పాటు కాలువలు, చెరువులు, ఇతర జలాశయాలలో చేపలు పట్టడానికి ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనాన తక్షణమే స్పందించేలా ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహా, ఆయా శాఖలు సన్నద్ధమై ఉండాలని, క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. వరద జలాలు ప్రవహించే ప్రాంతాల మీదుగాప్రజలు రాకపోకలు సాగించకుండా నిషేధం విధించాలన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. జిల్లాలో జలదిగ్బంధం, చిక్కుకున్న ప్రాంతాల్లో జరిగిన సంఘటనలు గుర్తించి, అలాంటి ప్రదేశాలకు ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరూ వెళ్లకుండా కట్టడి చేయాలని సూచించారు. స్థానిక పరిస్థితుల గురించి జిల్లా యంత్రాంగం ద్వారా ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ, భారీ వర్షాల వల్ల వరద పరిస్థితి నెలకొంటే సమర్థవంతంగా ఎదుర్కోవాలని హితవు పలికారు. లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు, చెరువుల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. పురాతన, శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు.ఎక్కడ కూడా చెరువులు, కాలువలకు గండ్లు పడకుండా పరిస్థితులను పర్యవేక్షించాలని అన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఔషధ నిల్వలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఎక్కడ కూడా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాలు, అతిసారం వంటివి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. గత అనుభవాలను దృష్టిలో ఉ ంచుకొనిఅధికారులు అవసరమైన అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు లో లైన్ గ్రామాల వద్ద ప్రమాద హెచ్చరికలు తెలిసేలా లెవెల్కు తగ్గట్టు అలారం మ్రోగేలా ఏర్పాటు చేయాలని సూచించారు. గిరిజన గ్రామాలలో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు . ప్రమాదానికి లోనయ్యే ట్యాంకులు 100% ముందుగానే గుర్తించాలని పేర్కొన్నారు . గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసే చేయాలని , శానిటేషన్ మెటీరియల్ సిద్ధం చేసుకోవాలని అన్నారు.ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్, ఐ టి డి ఏ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. భారీ వర్షాల పరిస్థితి గురించి వాతావరణ శాఖ అందిస్తున్న సూచనలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితి ఏర్పడితే స్థానికులను తరలించేలా పునరావాస కేంద్రాలనుకూడా గుర్తించి తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్ లు, చెరువులలో వచ్చి చేరుతున్న వరద జలాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేస్తున్నామని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేలా ప్రత్యేక బృందాలను నియమించామని తెలిపారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందన్నారు. అంతకముందు దొడ్ల, కొండాయి బ్రిడ్జిని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి ఎఫ్సిడిఎ కమిషనర్ కె. శశంకా పరిశీలించారు. అనంతరం రామన్న గూడెం లో గోదావరి నది వరద ఉధృతిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ఏపీఓ వసంత రావు, మున్సిపల్ కమిషనర్ సంపత్, జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి పెట్టండి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 28 (నిజం చెపుతాం)సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 70 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు.ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్ని తనిఖీ చేయాలి.అందరు ప్రత్యేక అధికారులు జిల్లాలో తమకు కేటాయించిన మండల పరిధిలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్ని తనిఖీ చేసి అక్కడ నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు వడ్డించేలా చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఆయా పాఠశాలల్లో పరిశుభ్రత ఉండేలా డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నీటి ట్యాంకుల శుభ్రతకు సంబంధించి ట్యాంకుల వద్ద రిజిస్టర్లు మైంటైన్ చేయాలని సూచించారు. ఇక అన్ని మండల తహసిల్దార్లు భూభారతి రెవెన్యూ సదస్సుల అప్లికేషన్లను పరిష్కరించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 28 (నిజం చెపుతాం)సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల నిర్మూలనకు అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం పై వార్తలు విన వస్తున్నాయని, యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా లైన్ డిపార్ట్మెంట్ లు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తద్వారా వనపర్తి జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చి దిద్దడమే లక్ష్యమని చెప్పారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిర్మూలనకు పోలీసు, ఎక్సైజ్, ఔషధ తనిఖీ, విద్య, వైద్యశాఖలు, అటవీ శాఖ, వ్యవసాయ, రవాణాశాఖ అధికారులు సమన్వయంతో పని చేసి నిర్మూలనకు పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలన్నారుజిల్లా కేంద్రంలోని అనుమానాస్పద ప్రాంతాల్లో పోలీసులు, అబ్కారీ శాఖ అధికారులు తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేసి మాదక ద్రవ్యాల రవాణాకు ఆస్కారం లేకుండా అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. ముఖ్యంగా విద్యాలయాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలోని కిరాణం, పాన్ డబ్బా, ఇతర షాపుల పై నిఘా ఉంచాలని, ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని పోలీస్, అబ్కారీ శాఖ అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఎవరైనా రైతులు గంజాయి సాగును చేస్తే కఠిన చర్యలు తప్పవని, వ్యవసాయ శాఖ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. గంజాయి సాగు చేసే రైతులపై చట్ట పరంగా కేసులు పెట్టడమే కాకుండా అలాంటి రైతులకు ప్రభుత్వం నుండి అందే ప్రయోజనాలు రద్దు చేయబడతాయని హెచ్చరించారు. మెడికల్ దుకాణాలలో వైద్యుల ప్రెస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడానికి వీలు లేదని, అలా అమ్మితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆర్ఎంపి డాక్టర్లు తాహతుకు మించి వైద్యం చేస్తున్నారని, అలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని వైద్య అధికారిని ఆదేశించారు.యువత మత్తు పదార్థాల బారిన పడితే జరిగే దుష్పరిణామాల పై విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుంచి పనుల నిమిత్తం వచ్చే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కడైనా గంజాయి వినియోగం లేదా విక్రయం వంటి అనుమానాస్పద ఘటనలు కనిపిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యాంటీనార్కటిక్స్ బ్యూరో డిఎస్పి బుచ్చయ్య మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలన దిశగా తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు సంబంధిత ఎన్ కార్డ్ వాట్సాప్ గ్రూపులో తెలియజేయాలని చెప్పారు. జిల్లాలో గంజాయి సాగు జరగకుండా నిఘా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి జిల్లాకు రవాణా జరగకుండా అన్ని చెక్‌పోస్టులపై నిఘా పెంచాలన్నారు. డిఎస్పీ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో గంజాయి నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు 6 గంజాయి కేసులు నమోదయ్యాయని, 2023 నుంచి ఇప్పటి వరకు 23 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. అదేవిధంగా గంజాయి నిర్మూలన కోసం జిల్లాలో 63 అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. వనపర్తి జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలియజేశారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన ప్రచార పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా అటవీ శాఖ అధికారి ఇంచార్జి అరవింద్ కుమార్ , ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డ్రగ్ ఇన్స్పెక్టర్ రష్మీ, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలకు ప్రత్యేక గణనాథుడు



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 28 (నిజం చెపుతాం) జిల్లాకేంద్రంలోని పాతపాలమూరు వినాయక ఉత్సవాలు ప్రత్యేకత చాటుకుంటోంది. మహబూబ్ నగర్ పట్టణం లోని పాతపాలమూరు శ్రీశివరామాంజనేయ భక్తసమాజం ఆధ్వర్యంలో ప్రతిష్ఠిస్తున్న గణేష్ ఉత్స వాలకు ఈ సంవత్సరం తో 67 ఏళ్ల ఘనమైన చరిత్ర ఉంది. ఈసారి వినాయకుడిని హైదరాబాద్ ధూల్ పేటలో దేశ్ రాజ్ సింగ్ కళాకార్ 26 అడుగుల వినాయకుడిని ఇక్కడ ప్రతిష్ఠించనున్నారు. శివుని రూపంలో ఈసారి గణనాథుడు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఒక చేతిలో దమరకం,ఒక చేతిలో త్రిశూలం పులి చర్మం ధరించి కలియుగంలో దుష్ట శిక్షణకు విచ్చేసేందుకు సిద్ధంగా ఈసారి గణనాథుని రూపం ఉంది. భక్తుల చేత ప్రత్యేక పూజలు అందుకొనేందుకు ధూల్ పేటలో గణనాథుడు సిద్దం అవుతున్నాడు అని కమిటీ సభ్యులు తెలిపారు.

# రాజకీయాలకు అతీతంగా బీసీలు ఐక్యం కావాలి

**- బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



రాజకీయాలకు అతీతంగా బీసీలు ఐక్యం కావాల్సిన సమయం ఆసన్నమైందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు సోమవారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో... గత ఎనిమిది దశాబ్దాలుగా స్వతంత్ర భారతంలో బీసీలు అన్యాయానికి అణచివేతకు గురువుతూనే ఉన్నారని, ఇప్పుడు దేశవ్యాప్తంగా అస్తిత్వ ఉద్యమాలు ఊపొందుకున్నాయని ఈ తరుణంలో బీసీ కుల గణన జరిపి జనాభా దామాషా ప్రకారం ఆయా కులాల వారికి విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని ఒకవేళ ఇప్పుడు తాత్సారం జరిగితే బీసీలు మరో 10 సంవత్సరాలు అణచివేతకు గురయ్యే ప్రమాదం పొంచి ఉన్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు బీసీలకు న్యాయం చేసేందుకు అన్ని రాజకీయ పార్టీలు ముందుకు రావాలని ఎవరైతే బీసీలకు ద్రోహం చేయాలని ప్రయత్నిస్తున్నారో వాళ్ళని రాజకీయ సమాధి చేసేందుకు బీసీలు కూడా సిద్ధంగా ఉండాలని ఇటీవల కాలంలో బిజెపి పార్టీ కేంద్రంలో ఒక మాదిరిగా రాష్ట్రంలో ఒక మాదిరిగా మాట్లాడుతున్నదని ఇది ప్రజలందరూ గమనించాలని ఆ పార్టీకి చెందిన ఒక రాజ్యసభ సభ్యుడు బీసీ రిజర్వేషన్ కొరకు ఢిల్లీ లో ధర్నా చేశాడని బీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాల్సింది బిజెపి పార్టీయేనని అలాంటిది ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు ధర్నా చేస్తున్నాడని అతని పట్ల బీజేపీ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు

# పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యత

**- రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం,జూలై 28,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.రాష్ట్రంలో పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.మచిలీపట్నం సమీపంలోని మంగినిపూడి బీచ్ ను కొల్లు రవీంద్ర అధికారులతో కలిసి పరిశీలించారు.అలాగే స్థానిక ప్రజలను బీచ్ అభివృద్ధి గురించి వారి నుండి సూచనలు,అభిప్రాయాలు అడిగి తెలుసు కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి,రాష్ట్ర అభివృద్ధి గురించి ఆలోచిస్తుందొని అన్నారు.ముఖ్యంగా పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దేందుకు గట్టి కృషి చేస్తోందని చెప్పారు.పర్యాటక రంగాన్ని గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు.ప్రధానంగా మంగిన పూడి బీచ్ ను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు.కానీ కూటమి ప్రభుత్వం రాగానే ఇక్కడ నాలుగు రోజుల పాటు బీచ్ ఫెస్టివల్స్ ను ఎంతో ఘనంగా నిర్వహించామని గుర్తుచేసారు.అంతే కాకుండా మాంగినపూడి బీచ్ ను గొప్ప పర్యాటక రంగంగా మారుస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహమ్మద్ ఇలియాస్ పాషా,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ నియామక ర్యాలీ, హాకీ టోర్నమెంట్ ఏర్పాట్లును పరిశీలించిన జేసీ రాహుల్ మీనా



కాకినాడ, జూలై 28 (నిజం ప్రతినిధి): కాకినాడ క్రీడా మైదానం వేదికగా ఆగస్టు 03 నుంచి 20 వరకు ఆర్మీ నియామక ర్యాలీ, 01 నుంచి 12వ తేదీ వరకు జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్ షిప్ పోటీల ఏర్పాట్లను సోమవారం జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పరిశీలించారు. రెవెన్యూ, ఆర్మీ, కాకినాడ నగరపాలక సంస్థ, క్రీడా అభివృద్ధి, హాకీ ఆంధ్రప్రదేశ్ అధికారులతో ఏర్పాట్లపై జేసీ చర్చించారు. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ.. కాకినాడ జిల్లా అధికార యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఈ రెండు కార్యక్రమాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు పారిశుద్ధ్యం, క్రీడాకారులు వసతి, భోజనం ఇతర సదుపాయాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలన్నారు. ఈ నెల 30 నాటికి ఏర్పాట్లు పూర్తి చేసేలా అధికారులు కృషి చేయాలని జేసీ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జేసీ వెంట డీఆర్వో వెంకటరావు, ఆర్డీవో ఎస్. మల్లి బాబు, కాకినాడ నగర పాలక సంస్థ ఎస్ఈ వెంకటరావు, ఎంహెచ్ఓ డా.పృథ్వీచరణ్, డీఎస్డీవో బి.శ్రీనివాస కుమార్, సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ సీహెచ్.బాబురావు, ఆర్మీ అధికారులు, హాకీ ఆంధ్ర ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్





కాకినాడ, జూలై 28 (నిజం ప్రతినిధి):కాకినాడ కలెక్టరేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జేసీ రాహుల్ మీనా, డీఆర్వో వెంకటరావులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ లో ప్లాస్టిక్ ను నిషేధించిన నేపథ్యంలో రూ.1.60 లక్షల వ్యయంతో వెయ్యి లీటర్ల సామర్థ్యం గల ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. ప్రాముఖ్యంగా కలెక్టరేట్ అధికారులు, సిబ్బందికి, ప్రతి వారం పీజీఆర్ఎస్ కి వచ్చే అర్జీదారులకు ఈ ప్లాంట్ ద్వారా తాగునీరు సదుపాయం కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్, ఎంవన్ శివా ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం




కాకినాడ, జూలై 28 (నిజం ప్రతినిధి)స్థానిక సాయిభార్గవ స్కానింగ్ సెంటర్ లో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సంధర్భంగా ప్రముఖ గాంస్ట్రో ఎన్ట్రాలజిష్ట్ డా.వెంకన్నబాబు చే హెపటైటిస్ వ్యాధి పట్ల అవగాహన,తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియజేసారు.కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా.అడ్డాల మాట్లాడుతూఈ సంవత్సరం, 2025, ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం యొక్క థీమ్ హెపటైటిస్ దానిని విచ్ఛిన్నం చేద్దాం అని తెలిపారు. డాక్టర్ బారుచ్ శామ్యూల్ బ్లంబర్గ్ 1967లో హెపటైటిస్ బి వైరస్‌ను కనుగొన్నారని మరియు మొదటి హెపటైటిస్ బి వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేశారని, దీనికి ఆయనకి నోబెల్ బహుమతి లభించిందని,అతని పుట్టినరోజు అయిన జూలై 28న అతని జ్ఞాపకార్థం ప్రపంచ హెపటైటిస్ దినోత్సవంగా ఎంచుకున్నారని అన్నారు.డా వెంకన్నబాబు మాట్లాడుతూహెపటైటిస్ అనేది కాలేయానికి వాపు అని, వైరల్ ఇన్ఫెక్షన్లు హెపటైటిస్‌కు అత్యంత సాధారణ కారణమని తెలిపారు.హెపటైటిస్‌లో ఐదు ప్రధాన వైరస్‌లు ఉన్నాయని,అవి %ూా, దీ, జ, ఙ% మరియు %జు% అని, ఇది కాలేయ సిర్రోసిస్ లేదా క్యాన్సర్‌కు కారణమవుతుందని, హెపటైటిస్ వ్యాధి సోకిన వారికి చర్మం పసుపు రంగులోకి మారడం (కామెర్లు ), ముదురు రంగు మూత్రం, వికారం, వాంతులు మరియు కడుపు నొప్పి ఉంటుందని,మందులు తీసుకోవడానికి సూదులు పంచుకోవడం.అసురక్షిత నోటి మరియు అంగ సంపర్కం చేయడం,బహుళ లైంగిక భాగస్వాములను కలిగి ఉడటం,గణనీయమైన మొత్తంలో మద్యం తాగడంపోషకాహార లోపం, ఈ వ్యాధికి కారకాలని తెలిపారు. హెపటైటిస్ (ఎ మరియు బి) కి టీకాలు వేయంచుకోవాలని,సబ్బు మరియు నీటితో చేతులు బాగా కడుక్కోవడం వంటి వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం,సోకిన వ్యక్తి యొక్క వ్యక్తిగత వస్తువులను ఉపయోగించకపోవడం,టాటూలు లేదా బాడీ పియర్సింగ్‌లు చేయించుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండటం, ధూమపానం, మద్యం మానివేయాలని,ఇంట్లో పండే పౌష్టికాహారం తీసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు డా శ్రీవల్లి డా యేరూష డా చిట్ల కిరణ్ భాను ప్రజలు పాల్గొన్నారు.

# గుళ్ళపల్లిలో బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఏలూరి



బాపట్ల జిల్లా( నిజం చెపుతాం) బర్లీ రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వం ముందుకొచ్చి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలిచిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం గుళ్ళపల్లి గ్రామంలో నూతన బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను కంపెనీలు నమ్మించి నిలువునా మోసం చేశాయన్నారు. కంపెనీలు కొనక ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. సమస్య తీవ్రతను గ్రహించిన కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని పొగాకు బోర్డు పరిధిలో లేని నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఇంకొల్లు మండలానికి సంబంధించిన రైతుల పొగాకు పంటను అమ్ముకునేందుకు వీలుగా గుళ్ళపల్లి లో నూతన కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు పొగాకు విక్రయాలలోతేమ శాతం 20% లోపు ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏమ్మెల్యే ఏలూరి తెలిపారు. మార్క్ ఫెడ్ ఎండీ కరుణ శ్రీ మాట్లాడుతూ గుళ్ళపల్లి లో 15వ పొగాకు కొనుగోలు కేంద్రం ఈరోజు ప్రారంభించడం జరిగింది. 25 మంది రైతులవి, 500 చెక్కులను కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. మొదటగా 20 క్వింటాళ్ల పొగాకు ఉన్న చిన్న, సన్నకారు రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.ఇలా ప్రతి రైతు దగ్గర నుంచి 20 క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేసిన తర్వాత, అంతకంటే ఎక్కువ ఉన్న రైతుల దగ్గర నుంచి మరల కొనుగోలు చేస్తామన్నారు.మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకటరావు ఎమ్మెల్యే ఏలూరి పొగాకు సమస్య మీద ప్రత్యేక చోరవ తీసుకుని సీఎం చంద్రబాబు దగ్గరికి, మంత్రుల దగ్గరికి, అధికారుల దగ్గరకు గత మూడు నెలల నుంచి ఇంటి పట్టున లేకుండా తిరుగుతూనే ఉన్నారన్నారు. పొగాకు రైతుల సమస్యను తన సమస్యగా భావించి ప్రభుత్వంతో మాట్లాడి మార్క్ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలకు శ్రీకారం చుట్టి రైతులకు మేలు చేద్దామని నిరంతరం పరితపిస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే ఏలూరి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కర్రీ శ్రీనివాసరావు, సుబ్బారావు, రాంబాబు, నాయకులు వెంకట్రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అభయ ఆంజనేయ ఆలయములో హుండీ లెక్కింపు





**- 4 నెలలలకు 5,03,806 రూపాయలు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 28 (నిజంచెపుతాం)శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయముయన్ జి ఆర్ ఐ గేట్-2, ఉప్పల్ నందు సోమవారం హండి లెక్కింపు చేయనైనది. ఇట్టి లెక్కింపు నందు 4 నెలలకు రూ. 5,03,806/ వెలువడినవి. ఇట్టి లెక్కింపు నందు దేవాదాయ శాఖ పర్యవేక్షకులు ప్రణీత్ కుమార్ , ఆలయ ఈ.ఓ వెంకన్న, ఆలయ కమిటీ మెంబెర్స్ దేవిరెడ్డి, లక్ష్మారెడ్డి, రాఘవేంద్ర , అమరేశ్వరీ, అంజయ్య గుప్త, ఆలయ సిబ్బంది శ్రీకాంత్, అర్చకులు రవీంద్ర శర్మ, సంతోష్ శర్మ , భక్తులు పాల్గొన్నారు.

# వెంకట్ రెడ్డి నగర్ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా దారం వెంకట్ రాజ్ గుప్తా



మేడ్చెల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జులై 28 ( నిజం చెబుతా%శీ%) వెంకటరెడ్డి నగర్ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు గా దారం వెంకట్ రాజ్ గుప్తా ఎన్నికైన సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారుఅనంతరం దారం వెంకట్ రాజ్ గుప్త మాట్లాడుతూ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సంఘం ప్రతినిధులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి కోసం నా వంతు సహాయ సహకారం చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో బొనగిరి శ్రీనివాస్ గుప్త, సంభు పాండయ్య గుప్త, జైని నాగయ్య గుప్తా ,జిల్లా రవీందర్ గుప్త, పల్లేర్ల బిక్షపతి గుప్తా, కొత్తపల్లి రమేష్ గుప్త, ప్రకాష్ గుప్తా, జిల్లా హరిబాబు గుప్త,బోనగిరి శ్రవణ్,గుప్త, రాచూరి జంగయ్య గుప్త, మరియు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# గణేకల్లు బుక్ కీపర్ తొలగింపుపై పొదుపు మహిళలు ఆందోళన

**- ధర్నాకు సంఘీభావంగా సిపిఎం నేతల మద్దతు!**

**- 18 ఏళ్లగా పనిచేస్తున్న అర్థాంతరంగా తొలగిస్తే మా పరిస్థితి ఏంటి?లిబుక్ కీపర్ ఆవేదన**

**- పాలకుల ఒత్తిడితోనే తొలగింపు %-% అధికారుల అంగీకారం!**







ఆదోని, జూలై 28 (నిజం న్యూస్ ):ఆదోని మండలం గణేకల్లు గ్రామంలో 18 సంవత్సరాల నుండి గ్రామ బుక్ కీపర్గా సేవలందిస్తున్న ఎం. నాగవేణిని అకారణంగా తొలగించడంపై గ్రామ పొదుపు సంఘాల మహిళలు ఆగ్రహం వ్యక్తి చేశారు సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. పొదుపు మహిళల అభిప్రాయాన్ని తీసుకోకుండానే, రాజకీయ ఒత్తిడితో సి.లక్ష్మీనరసమ్మను కొత్త బుక్ కీపర్గా ఆన్లైన్లో నమోదు చేయడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు.ఈ ధర్నాకు భాగ్యలక్ష్మి గ్రామ సంఘం అధ్యక్షురాలు బీ. హనుమక్క నాయకత్వం వహించగా, సిపిఎం జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి లింగన్న, కార్యవర్గ సభ్యులు వీరారెడ్డి, ఎంపీటీసీ లక్ష్మి తదితరులు సంఘీభావం తెలిపారు. "డబ్బులు ఇచ్చినవారికే పదవులా?", "నిజాయితీగా పని చేసినవారిని ఎందుకు తొలగిస్తున్నారు?" అంటూ మహిళలు నినాదాలు చేశారు.నాగవేణి మాట్లాడుతూ "జీతం లేకుండా 13 ఏళ్లుగా స్వచ్ఛందంగా సేవలు అందించాను. కాంగ్రెస్, టిడిపి, వైసీపీ %-% అన్ని ప్రభుత్వాల హాయాల్లో నేను పనిచేశానని. 2007లో ప్రారంభమై, 2024 వరకు అంకితభావంతో పని చేశాను. అప్పుడు తొలగించలేదే, ఇప్పుడు ఎందుకు తొలగిస్తున్నారు?" అని ఆవేదన వ్యక్తం చేశారు."కొత్త బుక్ కీపర్ వస్తే మా లోన్ ఖాతాలు తారుమారవుతాయి. లావాదేవీలు గందరగోళమవుతాయి" అని పొదుపు మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది వ్యక్తిగత సమస్య కాదని, 65 పొదుపు సంఘాల మహిళల ప్రశ్న అని అన్నారు.సబ్ కలెక్టర్ కార్యాలయం అధికారులు స్పందిస్తూ "ఐదుగురు ప్రతినిధులచే స్పందన అర్జీ ఇవ్వండి" అని సూచించగా, "తాము మొత్తం గ్రామాల తరఫున వచ్చాం, అధికారి స్వయంగా వచ్చి హామీ ఇవ్వాలి" అని మహిళలు పట్టుబట్టారు. అనంతరం ఏవో వసుంధర వచ్చి "ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తాను" అని హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా ధర్నా విరమించారు.వెలుగు ఏపీఎం వీరన్న, వెలుగు సిసి రవి మాట్లాడుతూ అధికార కూటమి నాయకుల ఒత్తిడితోనే ఆన్లైన్లో మార్పు జరిగింది. త్వరలో గ్రామ సభ నిర్వహించి సభ్యుల అభిప్రాయంతో నిర్ణయం తీసుకుంటాం" అని తెలిపారుఈ ధర్నాలో గణేకల్లు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సిపిఎం నేత వీరారెడ్డి మాట్లాడుతూ %-% "డబ్బుతో పదవులు కొంటున్న ఈ వ్యవస్థను ప్రజలు ఎదిరించాలి. అవసరమైతే వంటవార్పుతో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మళ్లీ ధర్నా చేస్తాం" అని హెచ్చరించారు.

# ఫిర్యాదుల పరిష్కార వేదికకు (పిజిఆర్ఎస్)921 అర్జీలు





కాకినాడ, జూలై 28 (నిజం ప్రతినిధి):ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలకు సంతృప్తికరమైన పరిష్కారం అందివ్వాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జేసీ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, ఎస్ఎస్ఏ పీవో వేణుగోపాల రావు, సీపీవో పీ త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసు, జీజీహెచ్ ఎస్డీసీ ఎన్.శ్రీధర్ లతో కలిసి హాజరై, జిల్లా చుట్టుప్రక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, తల్లికి వందనం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్యం, తల్లికి వందనం ఆన్ లైన్ సమస్యలు వంటి అంశాలకు చెందిన మొత్తం 921 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్..మాట్లాడుతూప్రజలలో సంతృప్తి స్థాయిని పెంచేలా పీజీఆర్ఎస్ దరఖాస్తుల అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు.పరిష్కరించిన దరఖాస్తులను జిల్లా అధికారి ఆడిటింగ్ చేయాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్ కి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఒకే అంశంపై నమోదయ్యే దరఖాస్తుల పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు తమ అర్జీలను వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల నమోదు, అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా ఫోన్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.లు

# బాపట్ల జిల్లాలో ఇసుక సరఫరాకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి**

బాపట్ల (నిజం చెపుతాం )ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం లో భాగంగా ఐవిఆర్ఎస్ లో ప్రజాభిప్రాయ సేకరణ పై వచ్చిన ప్రతికూలతపై జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐ విఆర్ఎస్ లో ఇసుక మీ ఇంటి వద్దకు చేర్చడంలో ధరలో మీరు సంతృప్తికరంగా ఉన్నారా అనే విషయంపై వచ్చిన ప్రతికూలత పై ఆయన కమిటీ సభ్యులను ఆరా తీశారు. ఇసుకను ఇంటికి వద్దకు చేర్చుటలో టన్నుకు ఎంత వసూలు చేస్తున్నారో సంబంధిత వివరాలను ఇసుక కొనుగోలు చేసిన వ్యక్తులతో జిల్లా కలెక్టర్ నేరుగా ఫోన్ కాల్ ద్వారా వారి అభిప్రాయమును తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువ వసూలు చేస్తున్నట్లు వారు జిల్లా కలెక్టర్ వివరించారు. ఇందుకు వారు అసంతృప్తిగా ఉన్నట్లు తెలిపారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ కమిటీ సభ్యులను ప్రశ్నించారు. జిల్లాలో గాజులలంక బీచ్ నుండి మాత్రమే ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందని, ప్రస్తుతం అక్కడ లారీలు వెళ్ళుటకు ఇబ్బందికర పరిస్థితులు ఉండటం వలన ఇతర ప్రాంతాల నుండి ఇసుకను సరఫరా చేయుటలో ధరలో మార్పు వచ్చిందని కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. గాజులలంక బీచ్ నుండి ఇసుక సరఫరాకు దారి మార్గంలో తేమ లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.గాజులలంక బీచ్ లో కేవలం 20 వేల టన్నులు మాత్రమే ఇసుక నిల్వ ఉందని, ఈ ఇసుక రాబోవు 2 నెలలకు మాత్రమే సరిపోతుందని అధికారులు కలెక్టర్కు వివరించారు. ఇసుక కొరతను అధిగమించుటకు ఇతర జిల్లాల నుండి ఇసుకను బాపట్లకు తరలించి నిల్వ చేయుటకు చర్యలు తీసుకోవాలని గనుల శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రీచ్ ల వద్ద ఇసుకను ప్రభుత్వం నిర్ణయించిన టన్నుల కంటే ఎక్కువ మోతాదులో లారీలలో నింపినట్లైతే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, చేతివాటం ప్రదర్శించకుండా చూడాలని, ఇసుక సరఫరా చేసే లారీలకు ఇసుక రవాణా వాహనం అని బ్యానర్లు ఉంచాలని, లారీలోని ఇసుక వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా పట్టాలు కట్టాలని, నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను సరఫరా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, గనుల శాఖ ఏడి డి.రామచంద్ర, రవాణా శాఖ అధికారి పరంధామ రెడ్డి మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

